18 సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
వ వసంతంలోకి ...
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
శనివారం 1 మార్చి 2025
పేజీలు : 11

## ఉపాధ్యాయుని సేవలు చిరస్థాయిగా నిలుస్తాయి : ఎంపీ ఈటల రాజేందర్



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 28): స్వార్ధ రహితంగా సమాజానికి చేసిన సేవలే చిరస్థాయిగా నిలుస్తాయి అని ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్ధన్ రెడ్డి అన్నారు. మిగతా 3లో

# ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా చూడాలి

- వీసిలో సిఎస్ శాంతి కుమారి
- ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా సజావుగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలి
- జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్( ఫిబ్రవరి 28):ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా, సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సుధీర్ తెలిపారు. మంగళవారం ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ, ఎల్ఆర్ఎస్ అమలు పై ఉన్నతాదికారులతో కలసి సచివాలయం నుండి జిల్లా కలెక్టర్ లు, వివిధ శాఖల అధికారులతో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతకుమారి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని చర్యలు చేపట్టాలన్నారు. పరీక్షా కేంద్రాల్లో త్రాగునీరు, సకాలంలో బస్సులు, వైద్య , మౌలిక వసతులు కల్పించడంలో అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. మిగతా 3లో




## బీజేఎంసీలో అధికారులతో
# సమీక్ష సమావేశం
### పాల్గొన్న కమిషనర్ శరత్‌చంద్ర




సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న బీజేఎంసీ కమిషనర్ శరత్‌చంద్ర

గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 28) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో ప్రజల సమస్యలపై పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని కార్పోరేషన్ కమిషనర్ శరత్ చంద్ర అన్నారు. ఈ మేరకు ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్ష సమావేశాలను నిర్వహిస్తున్నామని వివరించారు. శుక్రవారం కిస్మత్‌పూర్‌లోని కార్యాలయంలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపాలిటీలోని పలు విభాగాలకు చెందిన అధికారులు హాజరయ్యారు. అనంతరం కమిషనర్ చేపట్టాల్సిన కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. రంజాన్ మాసాంతరం వరకు వివిధ ఏర్పాట్లు, వివిధ వార్డులలో పారిశుద్ధ్య పనుల నిర్వాహణ, ట్రేడ్ లైసెన్స్‌ల జారీ, ఎల్ఆర్ఎస్ సర్వే, అడ్వర్టైస్‌మెంట్ పన్నుల వసూలు, ప్రాపర్టీ ట్యాక్స్ కలెక్షన్లు, ఆన్ అసెస్డ్, అండర్ అసెస్డ్ వసూలు, ఇంజనీరింగ్ విభాగంలో వివిధ పనుల పురోగతి, స్వయం సహాయక సంఘాల వివిధ లక్ష్యాల సాధన, స్వచ్ఛ సర్వేక్షన్ - 2025, సిటిజన్ ఫీడ్ బ్యాక్, తాగునీటి వనరులపై సమీక్షించారు. ఈ సమావేశంలో మేనేజర్ ఈ.మంజులత, డిప్యూటీ ఈఈ జీ.యాదయ్య, పలు సెక్షన్ల అధికారులు, సెక్షన్ అసిస్టెంట్లు, వార్డు అధికారులు, బిల్ కలెక్టర్లు,వర్క్ ఇన్‌స్పెక్టర్లు, డీఈవోలు, రీసోర్స్ పర్సన్‌లు, శానిటరీ జవాన్లు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా
## ప్రజాసేవలో ఉద్యోగులకు గుర్తింపు

- మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి
- నా తరుపున పొలిటికల్ ఒత్తిడి ఉండదు సబితారెడ్డి
- అధికారుల సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే



మహేశ్వరం, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 28): గ్రామపంచాయతీలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని,ప్రజా సేవలో ఉండి, ప్రజల సమస్యల పరిష్కరించడంలో ఉద్యోగులకు మంచి గుర్తింపు ఉంటుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం మహేశ్వరం మండలం అభివృద్ధి పనుల పై వివిధ శాఖల అధికారుల మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశ మందిరంలో సమిక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ .... అధికారులు బాగా పనిచేస్తున్నప్పటికి వేసవిని దృష్టిలో పెట్టుకొని మంచి నీటిసమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు.హర్హత ఉన్న వారి ఇంటిపై ఏ పార్టీ జెండా ఎగురుతున్న సరే బెనిఫిషర్ కి లబ్ది చెయ్యాలనే పని చేస్తానన్నాని ఎమ్మెల్యే అన్నారు. వ్యవసాయానికి సంబంధించి రైతు బంధు ద్వారా గత 10 సంవత్సరాలలో ఒక్కొక్క రైతుకు ఎన్ని డబ్బులు అందినాయని, రైతు భరోసా ఇప్పటివరకు మండలంలో ఎన్ని ఎకరాలవరకు వేశాము వాటి వివరాలు వ్యవసాయ అధికారులను ఎమ్మెల్యే కోరగా పాత వివరాలకై కొంత గడువు కోరిన అధికారులు మండలంలో పెద్దమ్మ తాండ,తూప్రకుర్ద్ లలో మాత్రమే రైతు భరోసా అమలైందన్నారు. మిగతా 2లో

### పుప్పాలగూడాలో
# అగ్ని ప్రమాదం
### పూర్తిగా కాలిపోయిన ముగ్గురు కుటుంబ సభ్యులు



మణికొండ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 28): మణికొండ మున్సిపల్‌లోని పుప్పాలగూడ, పాషాకాలనీలోని అగ్నిప్రమాదం జరిగి ముగ్గురు ప్రాణాలు కొల్పోయిన సంఘటన నార్సింగ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన కథనం ప్రకారం మిగతా 2లో

# చిట్టీలతో జీవితాలు చిత్తు..!

- మండలంలో జీరో చిట్స్ దందాలు
- చేతులెత్తేస్తే నిండా మునుగుడే
- నమ్మించి మోసం చేస్తున్న నిర్వాహకులు



మేడ్చల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 28) :రాష్ట్రంతో పాటు మేడ్చల్ మండలంలో జీరో చిట్స్ దందా ఎన్నెన్నో జీవితాలను చిత్తు చేస్తోంది. చిట్టీ నిర్వాహకులు చేతులెత్తేసినా అనుకోని పరిస్థితిలో అప్పులపాలై పారిపోయినా, అకాల మరణం పొందినా చిట్టీలు కట్టిన వారందరూ రోడ్డున పడాల్సి వస్తోంది. రాష్ట్రంతో పాటు మండలంలో పలువురు చిట్టీల నిర్వాహకులు ఐపి పెట్టి తమను నమ్మిన వారిని నట్టేట ముంచుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మండలంలో జీరో దందాలు...: మిగతా 3లో

# అన్ని దానాల కన్న అన్నదానం మిన్న

## -అన్నదానం ప్రారంభించిన ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే





చేవెళ్ల, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 28): అన్ని దానాల కన్న అన్నదానం మిన్న అని ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి ,చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. శ్రీలక్ష్మివెంకటేశ్వర దేవస్థానం ఆవరణలో శుక్రవారం మహాశివరాత్రి జాతరకు వచ్చే భక్తుల కోసం చేవెళ్ల మాజీ ఎంపీపీ మంగలి బాల్‌రాజ్, 7హిల్స్ గ్రూప్, అత్తెల్లి జగన్నాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే పాల్గొని ప్రారంభించారు. అంతకుముందు చేవెళ్ల శ్రీలక్ష్మివెంకటేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... అన్నిదానాల్లో అన్నదానం ఎంతో గొప్పదని తెలిపారు. ఇలాంటి మంచి కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఆకలితో ఉన్నవాడికి అన్నం పెట్టి ఆకలి తీర్చడం గొప్ప పుణ్యకారణమని అన్నారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో చేవెళ్ల, ముడిమ్యాల సోసైటి చైర్మెన్లు దేవర వెంకట్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు అగిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ పెంటయ్యగౌడ్, మాజీ సర్పంచ్ జనార్ధన్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, బీఆర్ఎస్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ప్రభాకర్, వీరేందర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ గోపాల్‌రెడ్డి, గుడిమల్కాపూర్ మాజీ డైరెక్టర్ మంగలి యాదగిరి, ఏఎంసీ మాజీ వైస్ చైర్మెన్లు మాణిక్యరెడ్డి, నర్సింలు, డైరెక్టర్ జనార్దన్, నాయకులు కృష్ణారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, 7హిల్స్ గ్రూప్ సభ్యులు జైపాల్‌రెడ్డి, గుత్తి మల్లేష్, శివశంకర్‌రెడ్డి, రఘువీర్‌రెడ్డి, రెడ్డిశెట్టి సాయి, రాజవర్దన్, ఎం.శ్రీనివాస్‌రెడ్డి, పి.శ్రీనివాస్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, భక్తులు తదితరులు ఉన్నారు.

# పోచమ్మ కుంట సుందరీకరణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

- చెరువులలో గుర్రపు డెకన్ తొలగించడానికి అధికారుల అనుమతి అవసరం లేదు..
- రాజకీయ కోణంతో చూడకుండా ప్రజల అవసరాలు తీర్చాలి

బాలాపూర్ మేజర్ న్యూస్( నవంబర్ 11): మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అల్మాస్గూడ నాలుగో వార్డ్ పోచమ్మ కుంట సుందరీకరణ పనులను మాజీ మంత్రి మహేశ్వరం శాసనసభ్యులు సబితా ఇంద్రారెడ్డి సోమవారం పరిశీలించారు. ఎమ్మెల్యే సబితా రెడ్డి మాట్లాడుతూ... గత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు హయాంలో ప్రతి చెరువు కూడా మురికి కూపాలుగా కాకుండా మిషన్ భగీరథ ద్వారా చెరువు పూడికలు తీసి సుందరికరణ చేసి ప్రజలకు ఆహ్లాదకరంగా ఉండే విధంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా బాలాపూర్ రెవెన్యూలో 42 చెరువులు కుంటలు ఉన్నాయన్నారు. ఇట్టి చెరువులన్నీ కూడా గొలుసు కట్టి చెరువులని చుట్టుపక్కల కాలనీలు ఉండడం వల్ల మురికినీరు చేరుతుందని దుర్వాసన వస్తుందని భావించి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో ఎస్ ఎన్ డి పి నాలాల ద్వారా ఇక్కడ ఉన్న డ్రైవ్ వాటర్ మొత్తాన్ని పెద్ద చెరువు చుట్టూ ఎన్ ఎన్ డి పి నాలాను ఏర్పాటు చేసి బయటకు పంపించడం జరిగిందని పేర్కొన్నారు. పోచమ్మకుంటను గత ప్రభుత్వ హయాంలో రెండు కోట్ల రూపాయలు మంజూరు చేసి టెండర్లు పిలిచి పనులను ప్రారంభించి పూర్తి చేయాలని ఎమ్మెల్యే తెలిపారు. చెరువులలో గుర్రపు డెక్కన్ తొలగించడం లేదు ఖచ్చితంగా ప్రతి చెరువులో బ్యూటిఫికేషన్ చేయాలని మహేశ్వరం నియోజకవర్గం లోని 11 చెరువులను నోటిఫికేషన్ చేయడం జరిగిందని, గత ప్రభుత్వాన్ని 40 కోట్ల రూపాయలతో సుందరికరణ పనులు చేయడం జరిగిందని అన్నారు. నేటికీ కొన్ని జరుగుతున్నాయి కొన్ని పూర్తయిని దానికి సహకరించాలని రాజకీయ కోణంతో చూడకుండా ప్రజల అవసరాలు తీర్చే విధానానికి తోడ్పడాలని మాజీమంత్రి స్థానిక ఎమ్మెల్యే తెలిపారు. అంతేకాకుండా హెచ్ఎండిఏ పరిధిలో ఉన్న చెరువులో గుర్రపు డెక్కన్ తొలగించాలి అంటే అధికారుల అనుమతి అవసరం లేదని హెచ్ఎండిఏ వారి బాధ్యతగా భావించి గుర్రపు డెక్కన్ తొలగించాలని సబితా రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ బి ఎం సి అధ్యక్షుడు రామిడి రామ్ రెడ్డి, 4వ డివిజన్ కార్పొరేటర్ సంరెడ్డి స్వప్న వెంకటరెడ్డి, ప్రజా ప్రతినిధులు, నాయకులు శ్రీపాల్ రెడ్డి, కార్పొరేషన్ కార్పొరేటర్లు,మహిళా నాయకురాళ్లు అనుబంధ సంఘాల అధ్యక్షులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శివపార్వతుల కళ్యాణం

## భక్తులతో కిక్కిరిసిన రాజరాజేశ్వరాలయం



మహేశ్వరం, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 28): మహాశివ రాత్రి సందర్భంగా మూడవ రోజు గురువారం రాత్రి మహేశ్వరం గ్రామ పంచాయితీలో శివగంగా రాజరాజేశ్వర ఆలయంలో శివపార్వతుల కళ్యాణం వైభవంగా నిర్వహించారు. అమ్మవారి స్వామి వారి ఉత్సవ మూర్తులను పురవీధులలో ఊరేగింపుతో తీసుకువచ్చి ఆలయ చైర్మన్ అల్లే కుమార్ స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఈ ఉత్సవాన్ని చుట్టుప్రక్కల జిల్లాల నుండి భక్తులు భారీగా తరలివచ్చి తిలకించారు.వివిధ సంస్కృతిక కార్యక్రమాలు జబర్దస్తీ ఫ్రైం టీం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కిచ్చన్న గారి విజయమ్మ, తీగల అనితారెడ్డి, మాజీ ఎంపిటిసి పోతర్ల సుదర్శన్ యాదవ్‌ఆలయ డైరెక్టర్లు పోతర్ల తిరుపతయ్య యాదవ్,ఎం రాజేష్. నరేష్, ఏ సాయిలు, ఒగ్గు శంకరయ్య,ఎస్ కె శ్రీశైలం, పెయ్యల సువర్ణ,మాజీ ఆలయ కమిటీ చైర్మన్లు కూన యాదయ్య, ఈశ్వర్, మునగాపాటి నవీన్, కాకి కుమార్, సుధీర్ గౌడ్ నాయకులు కర్రోళ్ల చంద్రయ్యముదిరాజ్, రఘుపతి, ఆనందం. పూర్ణచంద్రరెడ్డి, దోమ శ్రీనివాస్డి సూర్యనారాయణ, ఏకలవ్య, జంగయ్య, సత్యనారయణ, గాజుల నర్సింహ్మారావు పటేల్, పరమేష్, మాక్కజీ, బిక్షపతి, సత్తయ్య, అశోక్, శ్రావణ్, మల్లేష్ రాజు, యాదయ్యగౌడ్, కటికల మైసయ్య, శ్రీకాంత్, మల్లేష్, ఆలయ కార్యనిర్వహకుడు మురళీకృష్ణ, పూజరులు వీరేశం,కుమర్ పాల్గొన్నారు.



# సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా

**మొదటిపేజీ తరువాయి...** ప్రతి గ్రామ పంచాయితీలో పరిధిలో ఉపాధి హామీ పని కల్పించడానికి అవకాశం ఉన్న భూములను గుర్తించడం,అవకాశం లేని గ్రామాల్లో ప్రయివేటు వెంచర్లలో చెయ్యడానికి,రోడ్లకు ఇరువైపుల గుంతలు పూడ్చే వాటికి వీలుంటే ప్రభుత్వానికి ప్రపోజల్ పంపమని చెప్పారు. హిందు,ముస్లిం, క్రిస్టియన్ ఏ పండగలైన సరే నీటి సమస్యలు రాకుండా చూడాలని ప్రజల సమస్యలు ఏవైనా ఎంపీడీవో దృష్టికి తీసుకురావాలని పంచాయతీ కార్యదర్శులకు చూచించారు,విలేజ్ సెక్రెటరీలు అందరూ యువత ఉన్నారని, గ్రామాల్లో బాగా పని చెయ్యాలని, మీ బాధ్యత నేను తీసుకుంటానన్నాని సబితా రెడ్డి సూచించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు నాయకులు అధికారులు పాల్గొన్నారు.

## పుప్పాలగూడాలో

# అగ్ని ప్రమాదం



**మొదటిపేజీ తరువాయి...** కాలనీలోని కిరాణా దుఖానాన్ని నడిపిస్తున్న ఉస్మాన్ అనే వ్యక్తి జీవనం సాగిస్తున్నాడు. శుక్రవారం సాయంత్రం సుమారు 6గంటలకు ఉస్మాన్ ఇంట్లో విద్యుద్ఘాతంతో ఇంట్లో అగ్ని ప్రమాదం చోటు చేసుకొవడంతో ఇళ్లు అంతా పోగ నిండిపోయి పూర్తిగా మంటలు వ్యాపిం చడంతో వెంటనే స్థానికులు పోలీసులకు పిర్యాదు చేయగా పోలీసులు సంఘటన స్థలానికి చేరుకోని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. అంతలోగా మంటల్లో చిక్కుకొని సిరాజ్ ఖుతూన్ (7), జమిల్ ఖూతూన్ (70), సహన ఖూతూన్ (40)లు పూర్తిగా మంటల్లో చిక్కుకొని ఉపిరిఆడక అక్కడికక్కడే సజీవ దహనం అయ్యారు. మరో ఐదుగురిని పోలీసులు రక్షించగా ఇద్దరికి ఫ్రాక్చర్ గాయాలు కావడంతో ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. మంటలు వ్యాపించడంతో ఇంట్లో ఉన్న 3 సిలిండర్‌లు పెలినట్లు సమాచారం.

# తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు

## ఉద్యానవన పట్టు పరిశ్రమ అధికారి సురేష్



మహేశ్వరం మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 28): రైతులు తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు సాధించవచ్చని ఉద్యానవన పట్టు పరిశ్రమశాఖ అధికారి సురేష్ తెలిపారు. శుక్రవారం మహేశ్వరం మండలం మన్ సాన్ పల్లి గ్రామంలో క్షేత్రస్థాయిలో ఆయిల్ ఫామ్, మల్చింగ్, పూలు పండ్ల తోటలను పరిశీలించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రైతులు తక్కువ నీటితో తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు వచ్చె ఉద్యాన పంటలు పండించాలి అని సుచించారు. డ్రిప్ సిస్టం ద్వారా తక్కువ నీటి పంటలను పండించుకోవాడానికి వీలుటుందన్నారు. ఆయిల్ పామ్ పంట వలన రైతులకు అధిక లాభాలు చెకురుతామని, ఈ పంటకు చీడపీడల బెడద, కూతల ఆవసారం తక్కువగా ఉంటుందన్నారు. ప్రభుత్వం ఆయిల్ పామెకి ఇచ్చె రాయితీలను (4) రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంల డివిజన్ ఉద్యానవన అధికారి సౌమ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# చిట్టీలతో జీవితాలు చిత్తు..!



మొదటిపేజీ తరువాయి... చిట్టీల దందా పూర్తిగా జీరోతోనే నడుస్తోంది. రూ.కోట్లలో టర్నోవర్ నడుస్తున్నా అటు పోలీసులు గాని, ఇటు వాణిజ్య పన్నుల, ఆదాయపు పన్ను తదితర శాఖలతో కూడిన జిల్లా, మండల యంత్రాంగం పట్టించుకోవడం లేదు. అక్కడక్కడా కొన్ని సంస్థలు అనుమతులతో చిట్ ఫండ్ వ్యాపారాలు నిర్వహిస్తుండగా 95 శాతం పైగా ఫైనాన్సులు, చిట్స్ కు ఎలాంటి అనుమతులు లేవన్నది బహిరంగ రహస్యమే. మండల కేంద్రమైన మేడ్చల్ పట్టణంలో 100కి పైగా, మండలంలోని వివిధ గ్రామాలలో మొత్తం కలిపి సుమారు 200లకు పైగా జీరో చిట్స్ నడుస్తున్నాయనే పలువురు తెలుపుతున్నారు. చిట్టీలు నడిపిస్తున్న వారిలో వ్యాపారులు, వివిధ వృత్తిదారులతో పాటు ఉద్యోగులున్నారు.

**నిర్వాహకుల ఆగడాలు...:**

కొందరు చిట్టీల నిర్వాహకులు నిర్ణీత కాలంలో డబ్బులు చెల్లించే విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. మార్కెట్లో పేరు సంపాదించిన సంస్థలు కూడా డబ్బులు సకాలంలో ఇవ్వకుండా తిప్పుకుంటున్నారని, జీరో దందా నిర్వాహకులు పలువురు చిట్టీలు పూర్తయినా మళ్లీ తమ చిట్టీల్లో చేరాలని ఒత్తిడి చేస్తుండగా పూర్తయిన చిట్టీల డబ్బులు సకాలంలో అవసరాలకు అందివ్వకపోవడం జరుగుతుండడంతో సభ్యులు ఇబ్బందులు పడుతున్నారు. ఒక్కోసారి నిర్వాహకుడు అడ్డగోలుగా దందా నిర్వహించి డబ్బులు రొటేషన్ చేయలేని పరిస్థితుల్లో బిచాణా ఎత్తివేయడం మూలంగా సభ్యులంతా ఇబ్బందులకు గురయ్యే పరిస్థితి ఏర్పడుతుంది. పెద్ద ఎత్తున జీరో దందా నిర్వహిస్తున్న కొందరు చిట్టీలు తీసుకొని ఎగ్గొట్టే వారి వద్ద వసూళ్లకు గుండాలను పంపిస్తూ వారిని సైతం చిట్టి నిర్వాహకులు పోషిస్తున్నారు. అనుమతి పొందిన చిట్ ఫండ్ సంస్థలు చిట్టీలు ఎత్తుకునే వారు తప్పనిసరిగా ప్రభుత్వ ఉద్యోగుల జమానత్తు ఉంటేనే ఇస్తున్నట్లు, చిట్టీలు ఎత్తుకున్న వ్యక్తి చిట్టీ డబ్బు నిర్వాహక చిట్ ఫండ్ సంస్థకు డబ్బు కట్టకపోతే, కట్టక సతాయిస్తున్న వ్యక్తిని కాక జామీను ఉన్న ప్రభుత్వ ఉద్యోగులపై కోర్టులో కేసు వేసి వారి వేతనంలో నుంచి నెలనెలా వసూలు చేసుకుంటున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా రూ.కోట్లలో, లక్షలో దందాలు నడుస్తున్న నేపథ్యంలో పోలీసు అధికారులు, జిల్లా, మండల యంత్రాంగం జీరో చిట్టీల దందాపై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని మండల ప్రజలు కోరుతున్నారు.

## ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా చూడాలి

మొదటిపేజీ తరువాయి...

పరీక్షా సమయంలో పరీక్షా కేంద్రాల సమీపంలో 144 సెక్షన్ అమలు చేయడంతో పాటు జీరాక్స్ కేంద్రాలను మూసి వేయాలని ఆమె తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఎల్ఆర్ఎస్ ప్రక్రియను చేపట్టాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధికారులకు సూచించారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి లేఅవుట్లను, ప్లాట్లను పరిశీలించి ఎల్ఆర్ఎస్ ను వేగవంతం చేయాలని ఆమె అధికారులకు సూచించారు. కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ లతో కలిసి పాల్గొన్న అదనపు కలెక్టర్ సుధీర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ.. మార్చ్ 5 నుండి మార్చ్ 25 వ తేదీ వరకు జరిగే పరీక్షలను ఎటువంటి సమస్యలు తలెత్తకుండా నిర్వహించాలన్నారు. పరీక్ష కేంద్రాల్లోకి మొబైల్స్, వాచ్, ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించకూడదని ఆయన అధికారులకు సూచించారు. పరీక్ష కేంద్రం వద్ద అత్యవసర మందులతో పాటు ఏఎన్ఎం, సిబ్బంది నియమించాలని సూచించారు. అదేవిధంగా ఫర్నిచర్, త్రాగునీరు, విద్యుత్ సౌకర్యం, టాయిలెట్లు, ఫ్యాన్లు ఉండే విధంగా ముందస్తుగా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో వికారాబాద్ ఆర్డిఓ వాసు చంద్ర, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి ఎం. శంకర్ నాయక్, డిపిఓ జయసుధ, విద్యుత్ శాఖ ఎస్.ఇ. నీలావతి, వైద్య, పోస్టల్ సిబ్బంది, మున్సిపల్ కమిషనర్‌లు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుని సేవలు చిరస్థాయిగా నిలుస్తాయి : ఎంపీ ఈటల రాజేందర్

మొదటిపేజీ తరువాయి...

శామీర్‌పేట మండల విద్యాధికారి వసంత కుమారి ఉద్యోగ విరమణ సందర్భంగా తూము కుంట మున్సిపాలిటీ పరిధిలోని ఓ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం ఘనంగా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉద్యోగ విరమణ సహజమైనదే అయినా, నిబద్ధతతో చేసిన సేవలు చిరకాలం గుర్తుండిపోతాయని చెప్పారు. ప్రభుత్వ సహాయాలు పూర్తిగా అందకపోయినా, ఉపాధ్యాయులు విద్యాభివృద్ధి కోసం కృషి చేస్తూనే ఉన్నారని కొనియాడారు. వసంత కుమారి ప్రధానోపాధ్యాయురాలు, ఎంఈవోగా ఎంతో సమర్థంగా పనిచేసి, ప్రజల హృదయాలలో స్థానం సంపాదించుకున్నారని ప్రశంసించారు. తెలంగాణ యువతను డ్రగ్స్ ప్రభావం వెంటాడుతోందని, ఈ పరిస్థితిని మార్చేందుకు ఉపాధ్యాయుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. విద్యతోపాటు నైతిక విలువలు బోధించాలనే బాధ్యత కూడా ఉపాధ్యాయులదే అని సూచించారు. పేదరికం చదువుకు అడ్డంకి కాదని, కృషితో ముందుకెళ్తే సమాజంలో ప్రతిభను చాటుకోవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో డీఈవో ఐ. విజయకుమారి, ఎంఈవోలు రంగాచారి, భాగ్యామణి, శశిధర్, బాపురెడ్డి, సురేష్, మాజీ కౌన్సిలర్ రాజకుమార్ యాదవ్, ఆర్టీఏ సభ్యుడు భీమిడి జైపాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ బి. చంద్రశేఖర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కీసరగుట్టలో కన్నుల పండువగా శ్రీ రామలింగేశ్వర స్వామి వసంతోత్సవం, పుష్పయాగం



మేడ్చల్ జిల్లా, ప్రతినిధి మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 28): కీసరగుట్ట (కేసరి గిరి) క్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఐదవ రోజైన శుక్రవారం శ్రీ రామలింగేశ్వర స్వామి వారి వసంతోత్సవం, పుష్పయాగం కన్నుల పండువగా నిర్వహించారు. ఆలయ చైర్మన్ తటాకం నారాయణ శర్మ ఆధ్వర్యంలో వేద పండితులు మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, కళ్యాణ మండపంలో సామూహిక అభిషేకాలు, ప్రదోషకాల పూజ, నీరాజన సేవ, మంత్రపుష్పం తదితర వైదిక కార్యక్రమాలు వైభవంగా నిర్వహించగా, భక్తుల సంఖ్య అధికంగా ఉండటంతో కీసరగుట్ట భక్తులతో కిటకిటలాడింది. శుక్రవారం కావడంతో గ్రామీణ ప్రాంతాల నుంచి కుటుంబ సభ్యులతో పెద్ద ఎత్తున భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ చైర్మన్ తటాకం నారాయణ శర్మ మాట్లాడుతూ, వసంతోత్సవం, పుష్పయాగం విజయవంతంగా పూర్తయ్యాయని, భక్తుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని అన్ని ఏర్పాట్లు ముందుగానే చేపట్టినట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి అనుగ్రహాన్ని పొందడం ఆనందకరమని, భవిష్యత్తులో ఆలయ అభివృద్ధికి మరిన్ని కార్యక్రమాలు చేపట్టనున్నామని వెల్లడించారు. ఆలయ పరిసర ప్రాంతాల పరిశుభ్రతకు ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. భక్తులకు అన్నదానం, వైదిక కార్యక్రమాలు, ఇతర సేవలు నిరంతరం కొనసాగుతాయని చెప్పారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘం, వంశీరాజ్ సంఘం, ఆర్యవైశ్య సంఘం, రెడ్డి సంఘం ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించగా, భక్తులు పెద్ద ఎత్తున దీని ఽ ి నవాకరించారు. మున్సిపల్ శానిటేషన్ అధికారులు ఆలయ పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచారు.



ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ కట్టా సుధాకర్ రెడ్డి, ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు, ఫౌండర్ ట్రస్టీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాలకు పరామర్శ



కొడంగల్, ఫిబ్రవరి 28 (మేజర్ న్యూస్): కొడంగల్ మండలంలోని ఇందనూర్ గ్రామంలో గత నెల రోజుల క్రితం జరిగిన ఘర్షణలో జైలుకు వెళ్లి బెయిల్‌పై విడుదలైన వారిని అంబేద్కర్ ప్రజా సంఘాల నియోజకవర్గ అధ్యక్షుడు యు.రమేశ్‌బాబు పరామర్శించారు. శుక్రవారం గ్రామానికి వెళ్లి దళిత బాధిత కుటుంబాలను పరామర్శించి ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు కె.దస్తప్ప పాల్గొన్నారు.

## వేసవిలో గ్రామాల్లో నీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకోవాలి : ఎంపిడిఓ జర్నప్ప



మాట్లాడుతున్న ఎంపిడిఓ.

పెద్దేముల్, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 28): వేసవిలో గ్రామాల్లో నీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకోవాలని ఎంపిడిఓ జర్నప్ప తెలిపారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో వారాంతపు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వేసవిలో నీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామాల్లో ప్రతి రోజు పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని ఆయన సూచించారు. అదే విధంగా ఉపాధిహామీ పథకంలో రోజువారి కూలీల సంఖ్యను పెంచేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ రతన్ సింగ్, ఎపిఓ నర్సింలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న పంచాయతీ కార్యదర్శులు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దోమలో ఘనంగా సైన్స్ దినోత్సవం



దోమ, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 28): జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దోమలో సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ... విద్యార్థులకు ప్రతి విషయం పట్ల సునిశిత అవగాహన ఉండాలని కొన్ని విషయాలలో ఎందుకు? ఏమిటి? ఎలా?. అనే ప్రశ్నించే తత్వం ఉండాలని దాని ద్వారానే ఐజాక్ న్యూటన్ గాని. థామస్ ఆల్వా ఎడిషన్ గాని ,ఎల్లాప్రగడ సుబ్బారావు గానీ స్టీఫెన్ హాకింగ్ గాని ఏపీజే అబ్దుల్ కలాం గానీ శాస్త్రవేత్తలుగా ఎదిగారని మనం ఇప్పుడు అనుభవిస్తున్న అన్ని సౌకర్యాలు శాస్త్రజ్ఞుల శ్రమ ఫలితం అని విద్యుత్ మరియు టైర్లు.సెల్ ఫోన్లు గాని ప్రస్తుతం ట్రెండ్‌లో ఉన్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కానీ ఇవన్నీ శాస్త్రజ్ఞుల కృషి ఫలితమే. కాబట్టి విద్యార్థులు సునిశిత పరిజ్ఞానంతో ఆలోచించి సమాజానికి ప్రజలకు ఉపయోగపడే ప్రయోగాలు చేయాలని తాము ఏమిటో నిరూపించుకొని దేశానికి సేవ చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు వేణుగోపాల్ మల్లేశం శ్రీదేవి నజీరుద్దీన్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# దేశానికి శాస్త్ర సాంకేతిక ఎంతో అవసరం

▶▶ విద్యార్థులు సూచనలు అందించిన ఉపాధ్యాయులు ▶▶ కందుకూరు బాలికల పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం



కందుకూరు, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 28): దేశానికి శాస్త్ర సాంకేతిక ఎంతో అవసరమని,విద్యార్థులు సాంకేతికతపై నైపుణ్యం సాధించాలని ప్రధానోపాధ్యాయులు కవిత అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకుని శుక్రవారం మండలంలోని కందుకూరు బాలికల ఉన్నత పాఠశాలలో సైన్ ఆవిష్కతను ఉపాధ్యాయులు గోపాల్,లక్ష్మీదేవి, కాంచన పుష్ప, చంద్రకళ, రేఖలు వివరించారు. ప్రయోగ శాలలో ఆరవతరగతి విద్యార్థులు హైడ్రో ఫోనిక్, ఫార్మింగ్ పద్ధతిలో నీటిని సద్వినియోగంలో మొక్కల పెంపకం ప్రయోగం చేపట్టారు.షాడో ఇమేజ్ ద్వారా కాలాన్ని నిర్ణయం చేసే పద్ధతి వాహక సర్క్యూట్ సిస్టం ఆకట్టుకున్నాయి.ఆమ్లాలు,క్షారాలు, రసాయనాలు, షాడోస్, కలర్ షాడోస్ మల్టిపుల్ లాస్ రిఫ్లెక్షన్, అగ్నిపర్వతములు ఏర్పడే విధానం, జీర్ణ వ్యవస్థ విషయాలు, సోలార్ ఆధారిత గృహం, వ్యవసాయం, వివిధ రకాల నేలలు, పంటల ప్రయోగాలు ఆకర్షించాయి.జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి,విజేతలకు హెచ్ఎం బహుమతులు అందించారు. అతి తక్కువ సయమంలో ప్రయోగాలను విజయవంతం చేసిన విద్యార్థులు సైన్స్ ఫేర్ సమన్వయకర్త మణిమాల అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సమాజసేవలో భాగస్వాములు కావాలి

▶▶ వైకుంఠ రథాన్ని ప్రారంభించిన ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే ▶▶ 5మండలాలకు వైకుంఠ రథాలు ఏర్పాటు చేస్తా : యాదగిరి





చేవెళ్ల, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 28): సమాజసేవలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ప్రభుత్వం ఛీప్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. చేవెళ్ల మాజీ ఎంపీపీ మంగలి బాల్‌రాజ్, వెంకటేశ్వర సినిమా థియేటర్ యాజమాని నారాయణలు ఏర్పాటు చేసిన వైకుంఠ రథాన్ని శుక్రవారం ప్రభుత్వం ఛీప్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే కాలె యాదయ్యలు ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రజల కోసం వైకుంఠ రథం ఏర్పాటు చేయడం గొప్ప పుణ్యకార్యమని, ఎవరైన మరణిస్తే వారి అంత్యక్రియాల నిర్వాహణకు వైకుంఠ రథం అందుబాటులో ఉంచాలని సూచించారు. సమాజసేవలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని సూచించారు. వైకుంఠ రథం దాత మంగలి యాదగిరి మాట్లాడుతూ.... చేవెళ్ల మున్సిపాలిటీ ప్రజల కోసం వైకుంఠ రథం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. త్వరలో నియోజకవర్గంలోని అన్ని మండలాలకు వైకుం ఠరథాలు ఏర్పాటు చేస్తానని తెలిపారు. ప్రజలు వైకుంఠ రథ సేవలను ఉపయోగించుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ముడిమ్యాల సహకార సంఘం ఛైర్మెన్ గోనె ప్రతాప్‌రెడ్డి, మార్కెట్‌కమిటీ ఛైర్మెన్ పెంటయ్యగౌడ్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ ఛైర్మెన్లు మాణిక్యరెడ్డి, నర్సింలు, నాయకులు కృష్ణారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, ప్రభు, శేఖర్ తదితరులు ఉన్నారు.

## పలువురు నాయకులు ఎమ్మెల్యేతో భేటీ



మణికొండ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 28): రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్‌ను శుక్రవారం సంతోష్ ఇన్ ఫ్రా మేనేజింగ్ డైరెక్టర్ ఆర్.వి. సుబ్బారెడ్డి, మాజీ సర్పంచ్ రామక్రిష్ణారెడ్డి, సుబ్రమణ్యరెడ్డి, ఎం.వి. సుబ్బారెడ్డి వెంక టేశ్వర కాలనీ ప్రసిడెంట్, కె.రవింద్‌రెడ్డి పయనీర్ కాలనీ ప్రసిడెంట్, కుమార్ డైరెక్టర్ మార్కెటింగ్ కమిటి నార్సింగితో పాటు పలువురు కలిసి అధికారిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలలోని పలు సమస్యలపై ఎమ్మెల్యేకి వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని అభివృద్ధి పనులను మరిన్ని ప్రారంభించి ఆదర్శవంతంగా మారుస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందించాలి

ఘనంగా విద్యా భారతి స్కూల్‌లో సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమం





జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 28):పాఠశాలలో సైన్స్ ఎగ్జిబిషన్లు నిర్వహించడం ద్వారా విద్యార్థులలో సృజనాత్మకత పెంపొందించడానికి తోడ్పడుతుందని జల్ పల్లి మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ పల్లపు శంకర్ అన్నారు. జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ శ్రీ విద్యా భారతి హై స్కూల్ లో శుక్రవారం విద్యార్థులు నిర్వహించిన సైన్స్ ఫెయిర్ ఎగ్జిబిషన్ లో ముఖ్య అతిథులుగా స్థానిక మాజీ కౌన్సిలర్లు కే లక్ష్మీనారాయణ, శ్రీధర్ గౌడ్, జల్ పల్లి బిజెపి అధ్యక్షులు కపిల్ గౌడ్ లతో కలిసి పాల్గొని సైన్స్ ఎగ్జిబిషన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ప్రతి ఒక్కరూ విద్యార్థి దశ నుంచే సైన్స్ పై అవగాహన పెంచుకోవడం ద్వారా భవిష్యత్తులో ఉన్నత స్థానానికి చేరుకుంటారన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ ఫెయిర్ ఎగ్జిబిషన్ నమూనాలను తిలకించి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఛైర్మన్, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నారాయణ పాఠశాలలో అకాడమిక్ ఫేర్...





శంకరపల్లి మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 28) పిల్లలు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని నారాయణ స్కూల్ డిజీఎం వెంకటవల్లి కుమార్ అన్నారు. శుక్రవారం రోజున శంకర్పల్లిలోని నారాయణ పాఠశాలలో అకాడమిక్ ఫేర్ కార్య క్రమాన్ని ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలకు చదువుతోపాటు వారిలో దాగివున్న సృజనాత్మక విద్య నైపుణ్యాలను వెలికి తీయడమే తమ ముఖ్య ఉద్దేశమని అన్నారు. పిల్లలకు చదువుతోపాటు క్రీడరంగం లో కూడా నైపుణ్యత ఇస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ దివ్య, కోఆర్డినేటర్ కనకరాజు, రాధిక, వనిత, డీన్ లు శ్రీకాంత్, సనోవర , భాగ్యలక్ష్మి, ఏవో రాజేందర్ రెడ్డి, మరియు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## జర్మంటెన్ హాస్పిటల్ లో అరుదైనా శాస్త్రచికిత్స చేసిన డాక్టర్స్



రాజేంద్రనగర్ (మేజర్ న్యూస్ )రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని అత్తాపూర్ జర్మంటెన్ హాస్పిటల్లో అరుదైన శాస్త్ర చికిత్స నిర్వహించి రికార్డు సృష్టించారు. శుక్రవారం జర్మన్టన్ హాస్పిటల్ డాక్టర్లు విలేకారుల సమావేశ నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... బెంగాల్ రాష్ట్రానికి చెందిన 11 సంవత్సరాల బాలుడు గత మూడు సంవత్సరాల కింద క్రాకర్స్ కాలుస్తుండగా తన రెండు చేతుల వేళ్లను పోగొట్టుకున్నాడు. దీంతో అప్పటినుంచి ఆ బాలుడు మానస్థాపంతో స్కూల్లో కానీ వ్యక్తిగత పనుల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడని తెలిపారు. దింతో పలువురు దాతల సహాయంతో జర్మన్ టెన్ హాస్పిటల్ డాక్టర్లను కలవడంతో వారు వెంటనే స్పందించి అతాదునిక వైద్యాన్ని అందించారు. 15 గంటలు కష్టపడి బాలుడు కాలుకున్న వేళ్లను తొలగించి చేతికి బొటనవేలుగా అమర్చి శాస్త్ర చికిత్సను విజయవంతం చేసినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోనే ఇలాంటి చికిత్స చేయడం ఇదే మొదటి సారి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వైద్యులు పాల్గొన్నారు.

## వట్టినాగులపల్లిలో ప్రజలకు అండగా ఉంటాం – మాజీ సర్పంచ్ స్వరూప నాగేష్



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 28) : ప్రజల కష్ట సుఖాల్లో పాలు పంచుకోవడమే ప్రధాన ఎజెండాగా పని చేస్తున్నట్లు వట్టినాగులపల్లి మాజీ సర్పంచ్ స్వరూప నాగేష్ అన్నారు. శుక్రవారం పాల లలిత కూతురి పెళ్లికి రూ.16 వేల ఆర్థిక సాయాన్ని ఆమె అందించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ స్వరూప నాగే ష్ మాట్లాడుతూ.. స్థానిక ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. తన వంతుగా ఆర్థిక సాయాన్ని పేదలకు అందించడం తనకెంతో సంతోషాన్ని కలిగించిందని వివరించారు.

# రంజాన్ నెలలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలి

● జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 28): రంజాన్ మాసంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని సౌకర్యాలను సమకూర్చాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులకు సూచించారు.రంజాన్ మాసాన్ని పురస్కారించుకొని కలెక్టరేట్ లోని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) తన ఛాంబర్ లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సుధీర్ లతో కలిసి ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు.రంజాన్ మాసంను పవిత్రంగా భావించి ఎంతో నిష్టతో ఉపవాస దీక్షలు చేస్తారని,అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా తగు జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు.ముఖ్యంగా విద్యుత్, నీరు, పారిశుధ్యం, భద్రత మరియు ఆరోగ్యం సమస్యల గురించి ఎటువంటి ఫిర్యాదులు వచ్చినా వెంటనే స్పందించే విధంగా చురుగ్గా, అప్రమత్తంగా ఉండాలని ఆయన అధికారులకు సూచించారు. రంజాన్ సందర్భంగా ఇఫ్తార్ మరియు సెహ్రీ (నమాజ్) సమయాల్లో నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూసుకోవాలి. అదేవిధంగా మసీదులు, ఈద్గాలు మరియు ఇతర ప్రదేశాల చుట్టూ పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని పంచాయతీ, మున్సిపల్ అధికారులకు సూచించారు.రంజాన్ సందర్భంగా శాంతిభద్రతలను నిశితంగా పరిశీలించాలని పోలీసు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మత పెద్దలు వారి సలహాలు మరియు సూచనలు జిల్లా యంత్రాంగానికి ఇవ్వడం జరిగింది.ఈ సమావేశంలో వికారాబాద్ ఆర్డీవో వాసు చంద్ర, ఇన్చార్జి డిఎండబ్ల్యూఓ హనుమంతరావు, అడిషనల్ ఎస్పీ టి.వి. హనుమంతరావు, డిపిఓ జయసుధ, పంచాయతీ రాజ్ ఇఇ ఉమేష్, కార్మిక శాఖ అసిస్టెంట్ కమిషనర్ వాల్య, మిషన్ భగీరథ, ట్రాన్స్ కో , మెడికల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న అధికారులు,మత పెద్దలు.

# రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలి

● సహకార సంఘాల బలోపేతానికి ప్రతి ఒక్కరు సహకరించాలి ● రైతు సంక్షేమానికి పిఏసిఎస్ నిరంతరం కృషి ● పిఏసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య





సమావేశంలో మాట్లాడుతున్న పిఏసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 28): రైతులు తీసుకున్న పంట రుణాలను సకాలంలో చెల్లించినట్లయితే సహకార సంఘాలు బలోపేతానికి దోహదపడుతుందని పిఏసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య పేర్కొన్నారు. శుక్రవారం కుల్కచర్ల మండల కేంద్రంలో పిఏసిఎస్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రైతుల కోసమే సహకార సంఘాలు ఎల్లప్పుడూ పనిచేస్తాయని, సంఘాలు బలోపేతం కావాలంటే తీసుకున్న పంట రుణాలను సల కాలంలో చెల్లిస్తేనే మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఎన్నడూ లేని విధంగా పిఏసిఎస్‌లో అన్ని రకాలుగా రైతులు లబ్ధి పొందుతున్నారన్నారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా పిఏసిఎస్ పనిచేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో, డీసీఎంఎస్ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు భీంరెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ నాగరాజు యాదవ్, కుల్కచర్ల మండలం మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్, పాంబండ చైర్మన్ కోట్ల మైపాల్ రెడ్డి, సీఈవో బక్కారెడ్డి, చౌడపూర్ మండల పార్టీ అధ్యక్షులు అశోక్, కుల్కచర్ల మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, కుల్కచర్ల మాజీ సర్పంచ్ జోగు వెంకటయ్య, సొసైటీ డైరెక్టర్లు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల పొదుపుతోనే కుటుంబ శ్రేయస్సు...

● ఆర్థిక అభివృద్దే లక్ష్యంగా మహిళలు ఎదగాలి
● లీడ్ బ్యాంక్ మేనేజర్ శివప్రసాద్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 28): మహిళల పొదుపుతో కుటుంబ శ్రేయస్సుతో పాటు దేశ ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుందని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ శివ ప్రసాద్, ఎస్ఎస్‌టీసీఎఫ్ఎల్ జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాసరావు అన్నారు.ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంక్ వారి సహకారంతో సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్‌ఫర్మేషన్ సంస్థ ఆధ్వర్యంలో కీసరలోని మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ మహిళా డిగ్రీ కళాశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పొదుపు చేసే మహిళలు జీవితంలో స్థిరత సాధిస్తారని, చిన్న మొత్తాలను పొదుపుగా చేయడం అలవాటు చేసుకోవాలని సూచించారు. చిన్న మొత్తాల పొదుపు భవిష్యత్ అవసరాలకు ఉపయోగపడుతుందని, గృహిణులు, ఉద్యోగినులు, పారిశ్రామికవేత్తలు ఆర్థికంగా ఎదగడానికి ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కుటుంబ ఆర్థిక స్థిరత కోసం మహిళలు ముందుగా ప్రణాళిక రూపొందించుకోవడం చాలా ముఖ్యం. పొదుపులను రిజర్వ్ బ్యాంక్ గుర్తించిన బ్యాంకుల్లోనే ఉంచాలని, ఆర్థిక క్రమశిక్షణ పాటించడం ద్వారా క్రెడిట్ స్కోర్ మెరుగుపర్చుకోవాలని సూచించారు. బ్యాంకుల ద్వారా తక్కువ వడ్డీ రుణాలను పొందే అవకాశాన్ని మహిళలు ఉపయోగించుకోవాలని, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, జీవన్ జ్యోతి బీమా, సుకన్య సమృద్ధి యోజన వంటి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఇటీవల పెరుగుతున్న సైబర్ మోసాల గురించి వివరిస్తూ, బ్యాంక్ సంబంధిత వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ ఇవ్వకూడదని, అపరిచిత లింకులు క్లిక్ చేయకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని హెచ్చరించారు.అనంతరం మహిళల ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వనజాత, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ జి. వెంకటస్వామి, కీసర ఆర్థిక అక్షరాస్యత కేంద్రం మండల కోఆర్డినేటర్ ఎల్లబోయిన విశ్వనాథ్, కౌన్సిలర్ ఉమామహేశ్వరి, లెక్చరర్లు గంగావతి, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

● డిసిసి ఉపాధ్యక్షుడు భీంరెడ్డి ● మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్



సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న కాంగ్రెస్ నాయకులు.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 28):గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని డిసిసి ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆధ్వర్యంలో ముదిరాజ్ పేర్కొన్నారు. శుక్రవారం కుల్కచర్ల మండల పరిధిలోని కుస్మసముద్రం గ్రామంలో ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి చొరవతో రూ.5లక్షల ఎన్ఆర్ఈజిఎస్ నిధుల ద్వారా సీసీ రోడ్డు పనులు ప్రారంబించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గత ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిని మరిచిందన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రతి గ్రామానికి సిసి రోడ్ వేయడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రాంచందర్ నాయక్, రాంచంద్రయ్య, సీనియర్ నాయకులు జోగు వెంకటయ్య గౌడ్, స్థానిక నాయకులు సతీష్, బాబు, వినోద్ కుమార్, బాను తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్‌లో జరిగే యుద్ధభేరికి తరలిరావాలి



గోడపత్రిక విడుదల చేస్తున్న సంఘ నాయకులు.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 28):ఉద్యోగ ఉపాధ్యాయుల ఆర్థిక భద్రతను విచ్ఛిన్నం చేసే ఏకీకృత పింఛన్ విధానాన్ని వ్యతిరేకిస్తూ మార్చి 2న హైదరాబాద్ లోని ఇందిరాపార్క్ లో తలపెట్టిన యుద్ధభేరి కి ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని యుటిఎఫ్, పి ఆర్ టి యు, టిపియూస్, టీపీర్టు,టిజియూఎస్ ప్రాథమిక సభ్యులు కే. వెంకటయ్య, కె ఎల్లయ్య,జి యాదగిరి గౌడ్, శ్రీనివాస్ అన్నారు. మండల పరిధిలోని ముజాహిద్ పూర్ జడ్పిహెచ్ఎస్, మోడల్ స్కూల్, ప్రైమరీ స్కూళ్లలో గోడపత్రి కను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఇటీవల కేంద్ర ప్రభుత్వం యుపిఎస్ విధానానికి ఆమోదం తెలిపింది. దీన్ని రాష్ట్ర ప్రభుత్వం కూడా ఏప్రిల్ ఒకటి నుండి అమల్లోకి తెచ్చే అవకాశం ఉందన్నారు. ఇది అమల్లోకి వస్తే లక్ష డెబ్బై వేల మంది ఉద్యోగులపై ప్రభావం పడనుంది. యుపిఎస్‌ను రద్దుచేసి రాష్ట్ర ప్రభుత్వం తన మేనిఫెస్టోలో పొందుపరిచిన ఓపిఎస్ ను అమలు చేసి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎం పి.జనార్దన్ రెడ్డి, ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ గౌడ్, చక్రపాని, భాస్కర్ పాండు, ఎన్. శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటాం...

● మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి



ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకుంటున్న మాజీ ఎమ్మెల్యే.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 28): పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అడ్డగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం కుల్కచర్ల మండల పరిధిలోని కామునిపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బాలయ్య అనారోగ్యానికి గురైన విషయాన్ని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకొని బాధితుని పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను గురించి అడిగి తెలుసుకున్నారు. అధైర్య పడోద్దని అండగా ఉంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ రైతుబంధు మండల అధ్యక్షుడు కొత్త బలిజ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా దోపోత్సవం

▶▶ ఆశ్వవాహనంపై భక్తులకు దర్శనమిచ్చిన స్వామివారు ▶▶ జిల్లా నలుమూలాల నుంచి హాజరైన భక్తులు





చేవెళ్ల, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 28): మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా చేవెళ్ల శ్రీలక్ష్మివెంకటేశ్వరస్వామి దోపోత్సవ కార్యక్రమం గురువారం రాత్రి కన్నులపండువగా జరిగింది. మండల కేంద్రంలో పురాతన శ్రీలక్ష్మివెంకటేశ్వరస్వామి దేవాలయంలో మహాశివరాత్రి ఉత్సవాలు అంగరంగవైభవంగా జరుగుతున్నాయి. ప్రతియేటా ఆనవాయితీగా జరిగే దోపోత్సవ కార్యక్రమాన్ని తిలకించేందుకు జిల్లా నలుమూల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలించారు. రాత్రి 11:30 గంటలకు ప్రారంభమైన దోపోత్సవం అర్ధరాత్రి వరకు కొనసాగింది. దేవస్థానం ధర్మకర్తలు వామనాచార్యులు,కన్న పంతులు, వాసుదేవ్‌చార్యులు, అనంత్ పంతులు, వైభవ్‌పంతులు సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా స్వామివారి ఉత్సవ విగ్రహాలను ఆలయ ప్రాంగణంలో పల్లకిలో ఊరేగించారు. అనంతరం ఆశ్వవాహనంపై ఉంచి ఊరేగింపుగా దేవాలయ కోనేరు వద్ద ఉన్న హనుమాన్ ఆలయం వద్దకు తీసుకెళ్లారు. అక్కడ సంప్రదాయబద్ధంగా దోపోత్సవం నిర్వహించారు. అలవెలు మంగమ్మ ఆభరణలను వెంకటేశ్వర స్వామి దోచుకునే కార్యక్రమాన్ని చెంచులు ఆటపాటలతో ఉత్సహంగా జరిపారు. గోవిందనామస్మరణలతో ఆలయ పరిసరాలు ప్రతిధ్వనించాయి. ఈకార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి, మాజీ సర్పంచ్ బండారి శైలజాఆగిరెడ్డి, మాజీ ఎంపీపీ మంగలి బాల్‌రాజ్, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, ఈవో నరేందర్,మండల మాజీ యూత్ అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్, భక్తులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు. దోపోత్సవం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా సీఐ భూపాల్ శ్రీధర్, ఎస్సైలు సంతోష్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి పోలీస్ సిబ్బందితో భద్రత ఏర్పాట్లు చేశారు.

## నర్సరీల్లో మొక్కల సంరక్షణకు చర్యలు తీసుకోవాలి : డీఆర్‌డీవో శ్రీలత



కందుకూరు, మేజర్‌న్యూస్( ఫిబ్రవరి 28): నర్సరీలలో పెంచుతున్న మొక్కల సంరక్షణ కు అవసరమైన చర్యలుతీసుకోవాలని డీఆర్డీవో అధికారి శ్రీలత సూచించారు. శుక్రవారం మండలంలోని పులిమామిడిలో నర్సరీలో పెంచుతున్న మొక్కలను పరిశీలించారు. ఈ సందర్భంగా నర్సరీలలో అన్ని రకాల మొక్కలను సంరక్షించడానికి ఈ వేసవిలో ప్రత్యేక శ్రద్ధ కనభరచాలని ఆమె తెలిపారు.సెర్ప్ అధికారులు,కేపీ సిబ్బంది, ఎస్‌హెచ్‌జీ మహిళలతో సమావేశం అయ్యారు. పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తులు కుట్టే సమయంలో ఎదుర్కొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలను సందర్శించి విద్యార్థుల యూనీఫాం కొలతల విషయంలో ప్రధానోపాధ్యాయులు రవిందర్‌రెడ్డి, ఉపాధ్యాయుల సలహాలు తీసుకున్నారు. గతంలో పిల్లల కొలతలు సరిగ్గా తీసుకోక సైజులు విషయంలో ఇబ్బందులు వచ్చాయని, అటుంటి వి పునరావృతం కాకుండా ప్రతి విద్యార్థి కొలతలు తీసుకోవాలన్నారు కార్యక్రమంలో ఎంపీడీవో సరిత, ఏపీఎం కవిత, ఏపీవో రవిందర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రాజు గౌడ్,టీఏ బాల్‌రెడ్డి,ఐకేపీ సీసీలు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు, సిబ్బంది పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం

★ కాంగ్రెస్ పార్టీ నోముల గ్రామ ఉపాధ్యక్షుడు దూసరి శ్రీనివాస్ గౌడ్



మంచాల, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 28) : అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని నూతనంగా ఎన్నికైనా ఆ పార్టీ నోముల గ్రామ ఉపాధ్యక్షుడు దూసరి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. శుక్రవారం ఆయన మండల పరిధిలోని నోముల గ్రామంలో విలేకరులతో మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అమలవుతున్న సంక్షేమ పథకాలని అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించడమే తమ లక్ష్యమన్నారు. గ్రామాభివృద్ధిలో తమ వంతు పాత్ర వహిస్తామని చెప్పారు. తన మీద నమ్మకంతో ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్న పార్టీ సీనియర్ నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నానని చెప్పారు. నూతన గ్రామ అద్యక్షులుగా ఎన్నికైనా పల్లాటి రవీందర్, యూత్ కాంగ్రెస్ గ్రామ అద్యక్షుడు మాదరమోని హరీష్‌లకు ఆయన అభినందనలు తెలిపారు.

## శంకరపల్లిలో తాత్కాలిక పోలీస్ స్టేషన్‌ను ప్రారంభించిన రాజేంద్రనగర్ డిసిపి శ్రీనివాస్





శంకరపల్లి మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 28) పోలీసులు ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండి, వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని రాజేంద్రనగర్ డిసిపి శ్రీనివాస్, ఏసిపి రమణ గౌడ్ అన్నారు. శుక్రవారం రోజున శంకర్పల్లి లోని అంబేద్కర్ భవనంలో తాత్కాలిక పోలీస్ స్టేషన్ను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శంకరపల్లి లోని పోలీస్ స్టేషన్ నిర్మించి చాలా రోజులు కావస్తున్నందున, నూతన పోలీస్ స్టేషన్ను నిర్మాణం జరుగుతుండడంతో తాత్కాలిక పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేశామని అన్నారు. తాత్కాలిక పోలీస్ స్టేషన్ను వారు పరిశీలించారు. తాత్కాలిక పోలీస్ స్టేషన్ ను ఫిర్యాదుదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఇక్కడ ప్రజలకు ఎప్పటిలాగే పోలీస్ సేవలు అందుబాటులో ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో శంకర్పల్లి సిఐ శ్రీనివాస్ గౌడ్, మోకిల సిఐ వీరబాబు, డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ సమరం రెడ్డి, ఎస్సైలు సురేందర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మంచిరేవులలో ఘనంగా స్వామివారి ఊరేగింపు





గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 28) : నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని మంచిరేవులలో మహా శివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని వీరభద్ర భృంగీశ్వర స్వామి వారి ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు భక్తులు స్వామివారిని పురవీధుల్లో ఊరేగిస్తూ సంతోషంగా తీసుకెళ్లారు. అగ్ని గుండాల కార్యక్రమాలను అనంతరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఉప ఎంపీపీ, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, పురోహితులు తదితరులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లా అదనపు సెషన్స్ జడ్జి కోర్టు ప్రారంభం



చేవెళ్ల, మేజర్ న్యూస్(ఫిబ్రవరి 28) చేవెళ్ల పట్టణ కేంద్రంలోని కోర్టు భవనాల సముదాయంలో నూతనంగా రంగారెడ్డి జిల్లా అదనపు సెషన్స్ జడ్జి కోర్టు ప్రారంభమైంది. శుక్రవారం సాయంత్రం తెలంగాణ రాష్ట్ర హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్ పాల్, రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి. సామ్కోసి. రం గారెడ్డి జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్. శశీధర్రెడ్డిల సమక్షంలో పర్చువల్ గా జిల్లా అదనపు కోర్టును ప్రారంభించారు. కాగా చేవెళ్ల కోర్టు భవనంలో జిల్లా అదనపు జడ్జి ప్రదీప్ నాయక్ సమక్షంలో న్యాయవాదులు, కోర్టు అదికారులు ఘనంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా అదనపు కోర్టు ప్రారంభం సందర్భంగా కోర్టు భవనంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కోర్టు జడ్జి దశరథ రామయ్య, సీనియర్ న్యాయవాధులు రేసు మహేందర్రెడ్డి, రాంరెడ్డి, చేవెళ్ల కోర్టు బార్ అసోషియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సత్యనం దం, ప్రభుత్వ ప్లీడర్ బక్కరెడ్డి యాదిరెడ్డి, చేవెళ్ల తహసీల్దార్ బి. కృష్ణయ్య, ఎంపీడీవో హిమబిందు, న్యాయవాధులు, అదికారులు ఉన్నారు.

## సైన్స్ ఫేర్‌తో విద్యార్థులలో ప్రతిభ వెలికితీయొచ్చు



మణికొండ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 28): సైన్స్ ఫేర్‌తో విద్యార్థులలో ప్రతిభ వెలికి తీయొచ్చని నరేందర్‌రెడ్డి అన్నారు. నేషనల్ సైన్స్ డే సందర్భంగా మణికొండ మున్సిపల్ లోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన సైన్స్‌ఫెయిర్ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి పాల్గొని పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ ప్రతిభతో చేసిన పలు ప్రాజెక్ట్‌లను గమనించి వారిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామక్రిష్ణారెడ్డి, రవికాంత్‌రెడ్డి, రాజేష్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిరంజన్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పీఅండ్‌టీ కాలనీలో మంచినీటి సమస్యలను పరిష్కరించాలని

### జలమండలి అధికారులను కోరిన కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 28) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో మంచినీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని జలమండలి జీఎం సి.మహేందర్ నాయక్, మేనేజర్ టి.శ్రీనివాస్‌లను పీ అండ్ టీ కాలనీ అసోసియేషన్ చైర్మెన్ మహ్మద్ షఫీ, అధ్యక్షులు నదీమ్‌లు కోరారు. ఈ మేరకు వారు అధికారులను మర్యాదపూర్వకంగా కలిసి స్థానికంగా ఎదురవుతున్న మంచినీటి సమస్యలను వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కార్పోరేషన్ పరిధిలోని పీ అండ్ టీ కాలనీలో అనేక మంచినీటి సమస్యలు ఎదురవుతున్నాయన్నారు. మంచినీరు సకాలంలో అందకపోవడంతో ప్రజలు నీరు అందక ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్నారన్నారు. సాధ్యమైనంత త్వరగా మంచినీటి సరఫరాను మెరుగపరచాలన్నారు. అసలే వేసవి కాలంలో ప్రజలు నీటి కోసం అనేక సమస్యలు ఎదుర్కొంటారని, అధికారులు చొరవ చూపి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. ఈ మేరకు అధికారులు సానుకూలంగా స్పందించారని, మంచినీటిని ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సరఫరా చేస్తామని హామీ ఇచ్చినట్లు వివరించారు.

# భవాని పోలీ క్లినిక్ సీజ్...

● నకిలీ వైద్యులు – నకిలీ పోలీ క్లినిక్‌లపై కఠిన చర్యలు తప్పవు ● జిల్లా వైద్యాధికారి డాక్టర్ సీ. ఉమా గౌరి



క్లినిక్‌ను సీజ్ చేస్తున్న అధికారులు

మేడ్చల్ జిల్లా ప్రతినిది, మేజర్ న్యూస్(ఫిబ్రవరి 28)ః క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం, 2010 ఉల్లంఘనలకు వ్యతిరేకంగా కఠిన చర్యలు కొనసాగుతున్న నేపథ్యంలో, మేడ్చల్ – మల్కాజ్గిరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారుల తనిఖీలో భవాని పోలీ క్లినిక్ అనుమతులు లేకుండా నడుస్తున్నట్టు వెల్లడైంది. జిల్లా వైద్యాధికారి డాక్టర్ సీ. ఉమా గౌరి, జిల్లా ప్రోగ్రాం అధికారి (సీఈఏ) డా. వినోద్ ఆధ్వర్యంలో రిసాలా బజార్, బొల్లారం ప్రాంతంలో ఆకస్మిక తనిఖీ నిర్వహించగా, అనర్హులచే వైద్య సేవలు అందుతున్న దృశ్యాలు బయటపడ్డాయి.

**క్లినికల్ చట్టాలను ఉల్లంఘిస్తూ...**

భవాని పోలీ క్లినిక్ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తూ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం, 2010 ప్రకారం అవసరమైన లైసెన్స్ లేకుండా అనధికారికంగా పనిచేస్తున్నట్టు తేలింది. అంతేకాకుండా, భారత వైద్య మండలి చట్టం, 1956 ప్రకారం అర్హత లేని వ్యక్తులు వైద్య సేవలు అందించకూడదనే నిబంధనల ను కూడా పూర్తిగా ఉల్లంఘిస్తున్నట్టు తేలింది.

**నకిలీ ఫిజీషియన్ – ప్రమాదకర వైద్య సేవలు**

తనిఖీ సమయంలో, క్లినిక్ నిర్వాహకులు నకిలీ జనరల్ ఫిజీషియన్‌గా మారి శక్తివంతమైన యాంటీబయాటిక్స్ రాయడం, ఎగ ఇన్ఫ్యూషన్లు ఇవ్వడం లాంటి అనుచిత వైద్యచర్యలు చేపడుతున్నట్టు అధికారులకు అనుమానం వచ్చింది. ఇది డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ చట్టం, 1940 ప్రకారం పెద్ద నేరంగా పరిగణించబడుతుంది.

**అధికారుల దాడిలో సంచలన నిజాలు**

ఫిర్యాదుల ఆధారంగా అధికారుల తనిఖీ అనంతరం అనుభవం లేని, అర్హత లేని వ్యక్తులచే క్లినిక్ నడుస్తున్న విషయాన్ని ధృవీకరించారు. వీరు అనుమతి లేని ఆలోపథిక్ మందులను అందించడంతో పాటు, ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టే విధంగా వైద్య సేవలు అందిస్తున్నట్టు తేలింది. క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం, 2010 సెక్షన్ 41 ప్రకారం, అనుమతులు లేని వైద్యసేవలు నేరంగా పరిగణించబడతాయి.

**తక్షణమే క్లినిక్ సీజ్ –ప్రజలకు హెచ్చరిక**

చట్టపరమైన అవగాహన ఉన్నప్పటికీ, నిర్వాహకులు అక్రమ వైద్య సేవలను కొనసాగిస్తున్న నేపథ్యంలో, భవాని పోలీ క్లినిక్‌ను తక్షణమే సీజ్ చేసినట్లు డా. సీ. ఉమా గౌరి తెలిపారు. ప్రజలు రిజిస్ట్రేషన్ లేని, అనధికారికంగా నడిచే క్లినిక్‌ల గురించి వెంటనే అధికారులకు ఫిర్యాదు చేయాలంటూ ఆమె సూచించారు.



క్లీనిక్‌లో వాడుతున్న మందులు

# మీ సేవలో తనీఖీ చేసిన విజిలెన్స్ అధికారులు

● మీ సేవల్లో అధిక డబ్బులు వసూళ్లపై తనీఖీలు చేపట్టినట్టు సమాచారం



మీ సేవలో తనీఖీ చేస్తున్న విజిలెన్స్ అధికారులు.

వికారాబాద్ జిల్లా ప్రతి నిధి,మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 28): రాష్ట్ర వ్యాప్త తనిఖీల్లో భాగంగా విజిలెన్స్ అధికారులు వికారాబాద్ జిల్లా కేంద్రంలోని మీ సేవలో ఆకస్మీక తనిఖీలు చేపట్టారు. శుక్రవారం వికారాబాద్ ఆర్డీవో కార్యాలయ ముందు ఉన్న మీ సేవ సెంటర్‌కు ఒక్క సారిగా వచ్చిన అధికారులు మీ సేవలోకి ఎవరిని అనుమతించకుండా విచారణ చేపట్టారు.మీ సేవలో ఉన్న ఆపరేటర్‌తో మాట్లాడి పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ క్రమంలోనే మీ సేవకు సంబంధించిన అనుమతి పత్రాలు, అందిస్తున్న సేవలపై ఆరా తీశారు. ఇదిలా ఉంటే మీ సేవలలో అధిక డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో విజిలెన్స్ అధికారులు దాడులు చేస్తున్నారని తెలుస్తోంది.

# బొంపల్లి పాఠశాలను సందర్శించిన జిల్లా విద్యాధికారి రేణుక దేవి


విద్యార్థులతో మాట్లాడుతున్న డిఈఓ రేణుకాదేవి

దోమ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 28)ః దోమ మండల పరిధిలో ని బొంపల్లి ఉన్నత ప్రాథమిక పాఠశాలను జిల్లా విద్యాధికారి రేణుక దేవి సందర్శించి ఏ ఎ (ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ ) బోధన విధానం గురించి ప్రాతమిక పాఠశాల విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో పాటు జిల్లా విద్యాధికారి కూడ ఏ ఎ తరగతుల ను విన్నారు. ఈ విధానం లో భోదన విద్యార్థులు చాల సులువు గా అర్థం అవుతుంది అని, విద్యార్థులు చాల సంతోషంగా కంప్యూటర్ ఉపయోగించం, వారు చేసే తప్పులను కుడ గుర్తించి సరిచేసుకునే వీలుంటుంది. క్రమం తప్పకుండ విద్యార్థులు ఏఎ తరగతులు వినే విదంగా చూడాలని తెలియజేశారు. ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులను ప్రి ఫైనల్ పరీక్షల మార్కులు అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతి పరీక్ష లు సమిపిస్తున్నాయి కావున విద్యార్థులు టీవీ చూడడం, మొబైల్ వాడడం మానేసి సమయం వృధా చేయకుండ బాగా చదివి అందరు ఉత్తిర్ణులు కావాలి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఏఎస్ఓ రమేష్, మండల విద్యాధికారి వెంకటట్ , ప్రాతమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు యండి షఫీ , సీఆర్ పీ వెంకటేష్, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# సైన్స్ పట్ల విద్యార్థులు ఆసక్తి పెంచుకోవాలి...

● మండల విద్యాధికారి నర్సింగరావు
● ఇందూరు జడ్.పి.హెచ్.ఎస్‌లో ఘనంగా సైన్స్ డే



పెద్దేముల్,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 28)ః సైన్స్ పట్ల విద్యార్థులు ఆసక్తి పెంచుకోవాలని మండల విద్యాధికారి నర్సింగరావు తెలిపారు.పెద్దేముల్ మండలం ఇందూరు జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో జాతీయ సైన్స్ డే దినోత్సవాన్ని శుక్రవారం పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు.విద్యార్థులచే వివిధ రకాల సైన్స్ పరికరాల తో ప్రదర్శనలు ప్రదర్శించి సైన్స్ ప్రత్యేకతను చాటిచెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....సైన్స్ పట్ల విద్యార్థులు ఆసక్తి పెంచుకోవాలని ఆసక్తిని ఆచరణలో సాధ్యమయ్యే విధంగా ప్రయత్నం చేయాలని అప్పుడే కన్న తల్లిదండ్రులకు విద్యను బోధించిన ఉపాధ్యాయులకు చాలా గర్వంగా ఉంటుందని సూచించారు.సైన్స్ మూలంగా ప్రపంచం చాలా ముందంజలో ఉందని ఈ పోటీ ప్రపంచంలో విద్యార్థులు ఎదగాలి పేదరికం పోవాలి అంటే చదువు ఒకటే మార్గం అని చదువుకు మించింది మరోటి లేదని ఆయన విద్యార్థులకు అవగాహన కల్పించారు. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో సైన్స్ ఎన్నో విజయాలను సాధించి సమాజానికి దిక్సూచిగా నిలబడుతున్నదని రాబోయే రోజుల్లో కూడా సైన్స్ మరింత పెరిగి మంచి సమాజాన్ని అందించే విధంగా తయారవుతుందని ఆ దిశగా విద్యార్థులు కూడా సైన్స్ పట్ల తమ ప్రతిభను కనబరిచి ఉత్తమ విద్యార్థులుగా మీరు ప్రఖ్యాతులు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తాండూర్ లైన్స్ క్లబ్ ప్రతినిధులు రొంపల్లి సంతోష్ కుమార్ పాల్గొని విద్యార్థులు తయారుచేసిన 45 ఎగ్జిబిషన్స్ స్టాల్స్ ను సందర్శించారు. సందర్శించి విద్యార్థులకు సైన్స్ పట్ల అవగాహన కలిగించే ప్రయత్నం చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆనంద్ కుమార్, డి.శ్రీనివాస్,సమ్మప్ప,సీనియర్ ఉపాధ్యాయులు అంజయ్య,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# ఘట్‌కేసర్‌లో చికెన్ పకోడీ, ఉడకబెట్టిన గుడ్లు ఉచితంగా పంపిణీ



ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి, 28): ఘట్‌కేసర్‌లోని ఎదులాబాద్ రోడ్డులో ఉన్న రాంరెడ్డి చికెన్ మార్కెట్ వద్ద ప్రీమియం చిక్ ఫీడ్ ప్రైవేట్ లిమిటెడ్ రాంరెడ్డి చికెన్ మార్కెట్ డీలర్లు సయ్యద్ అబ్బాస్, చైతన్యకుమర్‌రెడ్డి, సునీల్‌కుమార్‌రెడ్డిలు శుక్రవారం మాంసం ప్రియులకు కంపెనీ ఆధ్వర్యంలో ఉచితంగా చికెన్ పకోడీ, ఉడకబెట్టిన గుడ్లను పంపిణీ చేశారు. కోళ్లకు వైరస్ సోకుతున్న నేపథ్యంలో అపోహాలను తొలగించేందుకు ఉచితంగా పంపిణీ చేశామని వారు తెలిపారు. 300కేజీల చికెన్ సుమారు 2వేలకు పైగా ఉడకబెట్టిన గుడ్లను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంపెనీ జీఎం డా.వెంకటేష్, ఏజీఎం గణశేఖర్, మార్కెటింగ్ హెడ్ తెలంగాణ స్వామి, స్థానిక నాయకులు మేకల నర్సింగ్‌రావు, పల్లె విజయ్‌గౌడ్, ఖయ్యూం, ప్రజలు పాల్గొన్నారు.

# శ్రీ నేతాజీ విద్యాభవన్‌లో జాతీయ సైన్స్ దినోత్సవం



జాతీయ సైన్స్ దినోత్సవంలో విద్యార్థులతో ఉపాధ్యాయులు

కొడంగల్, ఫిబ్రవరి 28 (మేజర్‌న్యూస్): కొడంగల్ పట్టణంలోని శ్రీ నేతాజీ విద్యాభవన్ పాఠశాలలో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రముఖ శాస్త్రవేత్త సీవీ.రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన పాలమూర్ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ (బొటని) డాక్టర్ పి.శివకుమార్‌సింగ్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని, సమాజానికి దిక్సూచిలా విద్యార్థులు ఎదగాలన్నారు. పరిశోధన ఫలాలు సామాన్యులకు చేరుకోవాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులు సీవీ.రామన్ సేవలను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. విద్యార్థులు ఇష్టంతో చదివి తల్లిదండ్రుల ఆశయాలకనుగుణంగా ఉన్నత స్థానాలను అధిరోహించాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారు చేసి ఏర్పాటు చేసిన సైన్స్ నమూనాలను పరిశీలించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ అభిలాష్‌రెడ్డి, ప్రిన్సిపాల్ వంశీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


విద్యార్థినిని అభినందిస్తున్న ప్రొఫెసర్ డాక్టర్ పి.శివకుమార్‌సింగ్

# జోరుగా కుస్తీ పోటీలు...

- జీవన్గి జాతరలోభాగంగా కుస్తీలో తలపడిన మల్ల యోధులు
- జీవన్గి మహదేవ లింగేశ్వర స్వామి జాతరలో భాగంగా పోటీలు
- మూడు రాష్ట్రాల నుంచి వచ్చిన మల్లయోధులు, ప్రేక్షకులు
- విజేతగా నిలిచిన కర్ణాటక రాష్ట్ర పహిల్వాన్







బషీరాబాద్,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 28): తెలంగాణ-కర్ణాటక సరిహద్దు వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం పరిధిలోని జీవన్గి మహదేవ లింగేశ్వరస్వామి జాతరలో భాగంగా ముగింపు రోజు గురువారం నిర్వహించిన కుస్తీపోటీలు హిందీ సినిమా 'దంగల్'ను తలపించాయి. ఉదయం 10 గంటలకు పోటీలు ప్రారంభమై మధ్యాహ్నం 2:0 గంటల వరకు కొనసాగాయి. బహుమతిగా కొబ్బరికాయ కుస్తీ మొదలుకొని 5తులాల వెండి కడియం వరకు సుమారు 50 కుస్తీల వరకు చిన్నారులు, యువకులు కుస్తీల్లో తలపడ్డారు. పోటీల్లో తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాల పహిల్వాన్లు 100 మందికిపైగా పాల్గొన్నారు. పోటీల్లో కర్ణాటక గుల్బర్గా జిల్లా బేలంగి వాసి సిద్ధప్ప విజేతగా నిలిచాడు. అతడికి ఆలయ కమిటీ తరపున మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి చేతుల మీదుగా వెండి కడియాన్ని, అందజేశారు. కుస్తీ పోటీలను తిలకించేందుకు వేలాది మంది భక్తులు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటేశం ఎస్సై శంకర్, నవాంద్గీ సొసైటీ వైస్‌చైర్మన్ అజయ్ ప్రసాద్, పోటీలను తిలకించేందుకు వచ్చారు. అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఎస్ఐ శంకర్, సిబ్బంది బందోబస్తును నిర్వహించారు.

# హత్యా కేసులో నింధితులకు జీవిత ఖైదు...

- జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 28)ః 2018 ఏప్రిల్ 22వ తేదిన ధారూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన హత్యా నేరంలోని ఏ1,ఏ3,ఏ4 మరియు ఏ6 నిందితులకు జీవిత ఖైదు మరియు ఒక్కొకరికి చొప్పున 1000 రూపాయల జరిమానా, నేరస్థులు ఒకవేళ 1000 రూపాయల జరిమానా కట్టకపోతే 4 నెలల సాధారణ జైలు శిక్ష విధిస్తూ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ - సెషన్స్ జడ్జి డాక్టర్ సున్నం శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం తీర్పు ఇవ్వడం జరిగిందని జిల్లా ఎస్పీ కే.నారాయణ రెడ్డి తెలిపారు.అట్టి కేసుకు సంబంధించిన వివరాలు క్రింది విదంగా ఉన్నాయి.2018 ఏప్రిల్ 4వ తేదిన ఉదయం అందజా 9.00 గంటలకు పెండ్యాల యాదమ్మ (ఫిర్యాదురాలు) భర్త పెండ్యాల శ్రీనివాస్ (మృతుడు) తన స్వంత గ్రామం మైలారంలో పొలం పనులు చూసుకొని వస్తానని తనకు తెలిసిన హరిదాస్ పల్లి గ్రామానికి చెందిన వినోద్ కుమార్ అనే వ్యక్తిని వెంట తీసుకొని వెళ్ళినాడు. పొలం పనులు చూసుకొని తిరిగి ఇంటికి వచ్చే క్రమంలో ఉదయం 11.30 గంటలకు మైలారం గ్రామానికి చెందిన 7 మంది పాత కక్షలు మరియు రాజకీయ కక్షలు మనస్సులో పెట్టుకొని వేట కొడవలి,కర్రలతో వెంబడించి దాడి చేయగా పెండ్యాల శ్రీనివాస్ (మృతుడు)తలకు, మెడకు,చెవికి బలమైన గాయాలతో మృతి చెందాడని పెండ్యాల శ్రీనివాస్ (మృతుడు) ని కొడుతుండగా వినోద్ కుమార్ అక్కడి నుండి పారిపోయి పెండ్యాల యాదమ్మ (ఫిర్యాదురాలు)కు సమాచారం అందించినాడని ఫిర్యాదురాగ అప్పటి ధారూరు ఎస్‌హెచ్ఓ డి.రాజు, ఏఎస్ఐ కేసు నమోదు చేయగా ఐఓ అప్పటి ధారూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జే.ఉపేందర్, అప్పటి వికారాబాద్ డిఎస్‌పి శిరిష రాఘువేందర్‌లు ఇన్వెస్టిగేషన్ చేసి కోర్ట్ నందు అప్పటి వికారాబాద్ డిఎస్‌పి శిరీష రాఘువేందర్ ఛార్జ్ షీట్‌ను సమర్పించగా వాదోపవాదనలు విన్న డిస్ట్రిక్ట్ - సెషన్స్ జడ్జి డాక్టర్ సున్నం శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం నింధితులు ఏ1)మదులపల్లి దాసు, ఏ3)మదులపల్లి ప్రశాంత్ కుమార్ , ఏ4)మదులపల్లి అరుణ్ కుమార్ మరియు ఏ6)మదులపల్లి భాస్కర్ లకు జీవిత ఖైదు మరియు ఒక్కొకరికి 1000 రూపాయల జరిమానా, నేరస్థులు ఒకవేళ 1000 రూపాయల జరిమానా కట్టకపోతే 4 నెలల సాధారణ జైలు శిక్ష విధిస్తూ తీర్పు ఇవ్వడం జరిగిందని ఎస్పీ నారాయణ రెడ్డి తెలిపారు.ఇట్టి కేసులో నింధితులకు శిక్ష పడే విధంగా స్పెషల్ పీపీ పి.సమరసింహ రెడ్డి, ఇన్వెస్టిగేషన్ అధికారులు అప్పటి వికారాబాద్ డీఎస్పీ శిరీష రాఘువేందర్, ధారూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ జే.ఉపేందర్, అప్పటి ధారూర్ ఎస్‌హెచ్ఓ ఏఎస్ఐ రాజు, ఇట్టి కేసు బ్రీఫింగ్ ఆఫీసర్లు అప్పటి ధారూరు ఇన్స్పెక్టర్ రామకృష్ణ, ప్రస్తుత ధారూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్.రఘురాములు, ప్రస్తుత ధారూర్ ఎస్‌హెచ్ఓ అనిత, సిడిఓలు షబ్బీర్ పాషా, ఏ.శంకర్, లైజనింగ్ ఆఫీసర్ బి.వీరన్న పనిచేయడం జరిగింది. ఇట్టి అధికారులను జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి అభినంధించారు.

# సర్వర్ డౌన్‌తో రైతుల ఇబ్బందులు

- మాడిగేషన్ లోన్లు చివరి రోజు రాత్రి వరకు తాసిల్దార్ కార్యాలయం ముందు పడి గాపులు



**కార్యాలయం ముందు రాత్రి వరకు ఉన్న రైతులు**

పూడుర్ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 28)ః గత రెండు రోజులుగా సాంకేతిక కారణాల లోపంతో రిజిస్ట్రేషన్లు జరగడం లేదని పలువు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పూడూరు మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన రైతులు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో దీర్ఘకాలిక రుణాల కోసం దరఖాస్తులు చేసుకున్నారు. అయినప్పటికీ మండల తాసిల్దార్ కార్యాలయంలో మాడిగేషన్ కొరకు స్లాట్లు బుక్ చేసుకున్నారు కానీ ధరణి పోర్టల్ లో సర్వర్ డౌన్ కారణంగా గత రెండు రోజుల నుండి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గురువారం రాత్రి నుండి సర్వర్ డౌన్‌తో 15 రిజిస్ట్రేషన్లు ఆగిపోయినాయి శుక్రవారం నాడు 30 రిజిస్ట్ రిజిస్ట్రేషన్లు ఆగిపోయినాయి. మొత్తం 45 రిజిస్ట్రేషన్లు జరగాల్సి ఉండగా కేవలం 20 మాత్రమే పూర్తి అయినది రైతులు లేట్ నైట్ వరకు వేచి ఉన్నప్పటికీ సర్వర్ డౌన్‌తో రిజిస్ట్రేషన్లు జరగలేదు దీంతో ఉదయం నుంచి వేచి ఉన్న మహిళ రైతులు వయోవృద్ధులు రాకపోకలకు ఇబ్బందులు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మాడిగేషణ్ లోన్ల శుక్రవారం నాటిక చివరి రోజు కావడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మాడిగేషన్ సమయాన్ని పెంచి రుణాలు ఇవ్వాలని రైతులు కోరారు. ప్రభుత్వం ధరణి పోర్టల్ సర్వర్లు వేగవంతంగా పనిచేసే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు.

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

- చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య



చేవెళ్ల, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 28)ః ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. చేవెళ్ల, షాబాద్ మండలాలకు చెందిన 27మంది లబ్దిదారులకు సీఎం సహాయనిధి కింత మంజూరైన రూ.10లక్షల97వేల చెక్కులను శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... ఆపదలో ఉన్న కుటుంబాలను ఆదుకునేందుకు సీఎం సహాయనిధి ఎంతో ఆసరాగా నిలుస్తుందన్నారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అంది స్తామన్నారు. ఈకార్యక్రమంలో చేవెళ్ల, ముడిమ్యాల సహకార సంఘం చైర్మెన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి, మండల అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఆగిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ పెంటయ్యగౌడ్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు, నాయకులు కృష్ణారెడ్డి, జనార్దన్, శ్రీనివాస్‌గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జనార్దన్ తదితరులు ఉన్నారు.

# నేటి బాలలే రేపటి భావిభారత పౌరులు

- శాస్త్రవేత్త డాక్టర్ కీర్తి వల్లభనేని



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 28) : నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని, వారి ప్రతిభను గుర్తించి సరైన ప్రోత్సాహాన్ని అందిస్తే సమాసాభివృద్ధికి తోడ్పడే పౌరులుగా ఎదుగుతారని ఎన్ఆర్ఎస్ఈ శాస్త్రవేత్త డాక్టర్ కీర్తి వల్లభనేని అన్నారు. శుక్రవారం పట్టణంలోని నారాయణ పాఠశాలలో నిర్వహించిన అకాడమిక్ సైన్స్‌ఫెయిర్ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పాఠశాల విద్యార్థులు సైన్స్ ఫెయిర్ సందర్భంగా తయారు చేసిన ప్రాజెక్టులను ఆమె పరిశీలించారు. ముఖ్యంగా విద్యార్థులు వరి పండించే విధ్నాము, రామ మందిరము, పలు రకాల పండగలను సూచించే నమూనాలు, గుండె, ఊపిరితిత్తులు, బ్యాంకింగ్, చంద్రయాన్3, పైథాగరస్ తీరం వంటి ప్రాజెక్టులు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా ఎంఈవో మనోహర్, పాఠశాల ఏజిఎం వెంకట్ రెడ్డి, రీజనల్, ప్రైమరీ డైరక్టర్‌లు అనిల్, స్వాతి లక్ష్మి, సంగీత, పాఠశాల ప్రిన్సిపల్ మాధవి, కోఆర్డినేటంలు నితిన్ కుమార్, రీనా గుప్తా, మాధురి, ఏవో శ్రీధర్, ఏడి నేత్ర,వైస్ ప్రిన్సిపల్‌లు సంధ్యారాణి, అనసూయ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులకు పదివి విరమణ తప్పదు

- డిఎంహెచ్‌వో డాక్టర్ వెంకటేశ్వర్లు
- ప్రాథమిక ఆరోగ్యంలోని సీహెచ్‌వో రవిందర్, పీఎంవో నర్సింహ చారీల పదవి విరమణ



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఫిబ్రవరి 28): ఉద్యోగం చేస్తున్న ప్రతి ఒక్కరికి ఉద్యోగ విరమణ తప్పదని డిఎంహెచ్‌వో వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం కందుకూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కందుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉద్యోగ విరమణ పొందిన సీహెచ్‌వో రవిందర్, పీఎంవో నర్సింహచారీలు సన్మానించారు. ఆయన మాట్లాడుతూ.. ఉద్యోగ నిర్వహణలో అంకిత భావంతో విధులు నిర్వహించి ప్రతి ఒక్కరి మన్ననలు పొంది గుర్తింపు తెచ్చుకున్నారని అన్నారు. పదవి విరమణ తర్వాత జీవితాన్ని ఆయురారోగ్యాలతో కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలోకందుకూరు డివిజన్ డిప్యూటి డీఎంహెచ్‌వో డాక్టర్ గీత, మండల వైద్యాధికారి పద్మావతి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మహిళల భద్రతే షీ టీమ్ లక్ష్యం...

- సబ్ డివిజన్ షీ టీం సభ్యులు మనిషా, శోభారాణి
- షి టీమ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న షీ టీమ్ బృందం.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 28):మహిళల సంరక్షణ,భద్రతే షీ టీమ్స్ ప్రధాన లక్ష్యం అని వారికి సబ్ డివిజన్ షీ టీం సభ్యులు మనిషా, శోభారాణి అన్నారు. శుక్రవారం కుల్కచర్ల మండలం పరిధిలోని ముజాహిద్ పూర్ ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... షీ టీమ్ అనేది సేవా కేంద్రమని, ఇది మహిళలు ,పిల్లలు, కుటుంబ హింస, బాధితుల మద్దతు, న్యాయం పొందడానికి సహాయపడుతు బాధితులకు ఒకే చోట అన్ని సేవలు అందించడానికి ఉపయోగపడుతుందని అన్నారు. మహిళలు,విద్యార్థినీలు సోషల్ మీడియా వేధింపులు,అక్రమ రవాణా,బాల్య వివాహాలు లాంటి వాటిని, అలాగే బాల్య కార్మికులు,బోండెడ్ లేబర్,ఫోక్సో చట్టం,పని వేధింపులు, మహిళలను మంచి,చెడు టచ్చెస్,యాంటి ర్యాగింగ్,సెల్ఫ్ డిఫెన్స్,సైబర్ క్రైమ్ లాంటి వాటికి షీ టీమ్స్ ఎల్లప్పుడూ సహాయం చేస్తుందని ఆయన వివరించారు. అత్యవసర సమయాల్లో మహిళలు, అమ్మాయిలు ఇబ్బందులకు గురైతే 100 కు కానీ..షీ టీమ్ ఫోన్ నెంబర్ 181 కు ఫిర్యాదు చేయాలన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ జ్యోతి హెప్సిబా, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# వివాదాస్పద భూమిని పరిశీలించిన రెవెన్యూ అధికారులు

- కోట్లు విలువ చేసే భూమి వెనుక ఎవరున్నారు..?


స్థలాన్ని పరిశీలిస్తున్న ఎంఆర్ఓ, ఆర్ఐలు.

యాలాల మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 28): మండల పరిధిలోని కోకట్ గ్రామ పరిధిలోని హైదరాబాద్ రోడ్డు మార్గంలో ఆటోనగర్ పక్కన లావుణి పట్టా భూమిలో సిమెంట్ ఫెన్సిగ్‌తో ప్రహరీ గోడ నిర్మించడంతో ఆ భూమి వివాదాస్పదంగా మారింది. రోడ్డు పక్కనే ఉన్న ఈ భూమి కోట్ల విలువ చేయడంతో దీనిపై అనేక ఆరోపణలు వెలుగులోకి వస్తున్నాయి. వివరాలలోకి వెళితే... యాలాల మండల పరిధిలోని కోకట్ గ్రామ పరిధిలోని సర్వేనెంబర్ 64 లావుణి పట్టా భూమి తాండూర్- హైదరాబాద్ రోడ్డు పక్కలనే ఉంటుంది. ఈ భూమిలో పెద్ద సిమెంటు నిర్మాణంతో ఒక ఎకరా భూమిని పహరి గోడ నిర్మించి గేటువేసి ఉంచారు. ఓ ప్రముఖ నేత కొందరు స్థానిక నాయకులతో కలిసి భూమిలో ప్రహరీ గోడ నిర్మించినట్లు ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ఈ విషయం ఓ నాయకుడు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయగా శుక్రవారం యాలాల మండల ఎమ్మార్వో అంజయ్య, ఆర్ఐ శివ చరణ్‌లు స్థలాన్ని పరిశీలించారు. ఈ స్థలం గతంలో ఖేలో ఇండియా స్టేడియం కోసం ఈ భూమిని కేటాయించినట్లుగా వారు రికార్డులో ఉన్నట్లుగా తెలిపారు. మరోవైపు తాండూరులో ఎక్కడ భూమి కనిపించిన రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్రభుత్వ ముఖ్య అధికారుల అండదండతో కబ్జాలు చేస్తున్నట్లు ఆరోపిస్తున్నారు.

# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం


సైన్స్ దినోత్సవంలో మాట్లాడుతున్న ఉపాధ్యాయులు

బొంరాస్‌పేట్, ఫిబ్రవరి 28 (మేజర్‌న్యూస్): జాతీయ సైన్స్ దినోత్సవాన్ని బొంరా స్పేట్, దుద్యాల మండల కేంద్రాల్లోని పాఠశాలల్లో శుక్రవారం ఘనంగా నిర్వహిం చారు. బొంరాస్‌పేట్ జడ్పీహెచ్ఎస్‌లో సీవీ.రామన్ చిత్రపటానికి విద్యార్థులు, ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. విద్యార్థులకు సీవీ.రామన్ జీవిత చరిత్రపై క్విజ్ పోటీలు నిర్వహించి ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందించారు. అదే విధంగా బొంరాస్‌పేట్ మండల కేంద్రంలోని రెయిన్‌బో పాఠశాలలో సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పి.రాఘవేందర్‌యాదవ్ మాట్లాడుతూ మానవళి అభ్యున్నతికి సైన్స్ ఎంతో దోహదపడుతుందని విద్యార్థులకు వివరించారు. విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. విద్యార్థులు వివిధ రకాల సైన్స్ నమూనాలను ప్రదర్శించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హైమద్, పార్వతీ, కవిత, స్వరూప, సమ్రీన్, యాదమ్మ, సన, నవనీత, అపర్ణ, శ్రీలత, అర్చన తదితరులు పాల్గొన్నారు.


రెయిన్‌బో పాఠశాలలో సైన్స్ దినోత్సవంలో విద్యార్థులతో ఉపాధ్యాయులు

# అంగరంగ వైభవంగా వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు

- పాల్గొన్న ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



పూడూర్ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 28): వీరభద్ర స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కంకల్ గ్రామంలో స్థానిక నాయకులతో కలిసి జాతర బ్రహ్మోత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వీరేశం కుటుంబ సభ్యులతో కలిసి వీరభద్ర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ..ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని సూచించారు. వీరభద్ర స్వామిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఆ భగవంతుడు అందరికీ అష్టైశ్వర్యాలు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరినట్లు తెలిపారు. ఆలయాల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ జిల్లా యువజన విభాగమ అధ్యక్షులు సతీష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురేందర్, డిసిసి ఉపాధ్యక్షులు రఘునాథరెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శులు పెంటయ్య, శ్రీనివాస్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్ నరసింహారెడ్డి, నాయకులు శ్రీనివాస్ గుప్తా, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సురేందర్, శంకర్, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం


నవీన ఆదర్శలో సైన్స్ దినోత్సవంలో విద్యార్థులతో ఉపాధ్యాయులు

కొడంగల్, ఫిబ్రవరి 28 (మేజర్ న్యూస్): జాతీయ సైన్స్ దినోత్సవాన్ని కొడంగల్ పట్టణంలోని నవీన ఆదర్శ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రముఖ శాస్త్రవేత్త సీవీ.రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సైన్స్ దినోత్సవంలో విద్యార్థులు వివిధ రకాల సైన్స్ పరికరాలను ప్రదర్శించి వివరించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఉపాధ్యాయులు బహుమతులు అందించి అభినందిం చారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ డీవీ.నరేశ్‌రాజ్ మాట్లాడుతూ విద్యార్థులు సీవీ.రామన్‌ను ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థానాలను అధిరోహించాలన్నారు. సైన్స్‌కు మన జీవితంతో విడదీయరాని సంబంధం ఉందని, విద్యార్థులు మాత్రమే కాకుండా సమాజంలోని ప్రతీ ఒక్కరూ శాస్త్రీయ అవగాహన కలిగి ఉన్నప్పుడే మూఢత్వాన్ని తొలగించగలమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకులు డి.వెంకటయ్య, వైస్ ప్రిన్సిపాల్ సంతోష, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శాంతియుత వాతావరణంలో
# రంజాన్ పండుగను జరుపుకోవాలి


సమావేశంలో మాట్లాడుతున్న ఏసీపీ రాములు

షామిర్ పేట, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 28): శామీర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో రంజాన్ పండుగను శాంతియుతంగా జరుపుకునేందుకు శాంతి కమిటీ సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో పెట్‌బషీర్‌బాగ్ ఏసీపీ రాములు ముఖ్య అతిథిగా పాల్గొని, కమ్యూనిటీ పెద్దలతో చర్చలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ రాములు మాట్లాడుతూ, పండుగను స్నేహపూర్వక వాతావరణంలో జరుపుకోవాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన పోలీస్ ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. సమాజంలో శాంతి, సౌహార్ద్రం నెలకొనేలా ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో శామీర్‌పేట్ సీఐ శ్రీనాథ్, డీఐ గంగాధర్, ఎస్సైలు పరశురాం నాయక్ తదితరులు పాల్గొన్నారు. కమ్యూనిటీ పెద్దలు, అధికారులు కలిసి పండుగ సమయాల్లో సమన్వయంతో పని చేయాలని నిర్ణయించుకున్నారు.

# ఘనంగా వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు

- పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి



పూడూర్ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 28): ప్రతి ఒక్కరు దైవచింతన కలిగి ఉండాలని మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కంకల్ గ్రామంలో వీరభద్ర స్వామి రథోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. వీరభద్ర స్వామి రథోత్సవం గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగించారు. భక్తులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి మాట్లాడుతూ... వీరభద్ర స్వామి కరుణాకటాక్షాల తో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మల్లేశం, మాజీ సర్పంచులు సంతోష వీరన్న, గోపాల్, మాజీ ఎంపిటిసి నర్సింలు, బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు నీరటి నర్సింలు, బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు రైస్ అహ్మద్ ఖాన్, యువజన సంఘం సభ్యులు పాండు, నాయకులు శంకరయ్య ,నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్లను, మధ్యాహ్న భోజనాన్ని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన ఎంపీడీవో గమ్యా


మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీఓ పి.గ్యామ

దోమ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 28)ః .శుక్రవారం దోమ మండల కేంద్రం లోని సిసి రోడ్లను, మధ్యాహ్న భోజనాన్ని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని,దోమ మండల అభివృద్ధి అధికారి గ్యామ సందర్శించి గ్రామపంచాయతీ పలు రికార్డులను పరిశీలించి. మధ్యాహ్న భోజనాన్ని ఏజెన్సీ వారితో మెనూ ప్రకారం తప్పకుండా నాణ్యమైన భోజనాన్ని అందించాలని సూచించారు. భోజనం వల్ల పిల్లలకు అస్వస్థత కు గురైనట్లయితే మీపై చర్యలు తీసుకోబడునని సిబ్బందికి ఆదేశించడం జరిగింది.

అనంతరం గ్రామ పంచాయతీలను,సిసి రోడ్లను సందర్శించి నాణ్యమైన రోడ్లను వేయాలని అన్నారు. అలాగే రోడ్ల పక్కన ఉన్న మొక్కలకు నీటిని అందించి వేసవి కాలంలో మొక్కలకు సరిపడా నీరు అందించాలని గ్రామపంచాయతీ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఆంజనేయులు గౌడ్, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, వైద్య సిబ్బంది ప్రభులింగం,గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన ఎంపీడీవో పి. ఎంపీడీఓ గ్యామ

# నేడు వివిధ ప్రోగ్రామ్స్‌లల్లో పాల్గొననున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

- చెక్కులు పంపిణీ చేయనున్న ఎమ్మెల్యే



తాండూరు మేజర్ న్యూస్ (పిబ్రవరి 28) తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి నేడు శనివారం నాడు స్థానికంగా వివిధ ప్రోగ్రామ్స్ లల్లో పాల్గొననున్నారు. ముందుగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గం లోని తాండూరు, పెద్దేముల్, యాలల, బషీరాబాద్, మండలాలతో పాటు తాండూరు టౌన్ కు చెందిన 80 మందిలబ్ధిదారులకు సీఎం రిలీఫ్ పండు చెక్ లను పంపిణీ చేయనున్నారు. అనంతరం తాండూరు ఎంపీడీ ఓ కార్యాలయంలో ఇందిరమ్మ ఇల్లా నిర్మాణానికి పైలెట్ ప్రాజెక్ట్ కింద ఎంపికైన చెన్ గేష్ పూర్ గ్రామస్తులకు కల్పించే అవగాహన సదస్సులో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పాల్గొంటారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కూడా ప్రజలకు అందుబాటులో ఉంటారు.

# విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

## – మధు యాష్కి గౌడ్

కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్ :హస్తినాపురం డివిజన్ సాగర్ రోడ్డు లోని ఈదులకంటి రాంరెడ్డి గార్డెన్స్‌లో నిర్వహించిన బహదూర్ గూడ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నల్లగొండ శ్రీనివాస్ పదవీ విరమణ కార్యక్రమానికి టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ హాజరయ్యారు. శ్రీనివాస్‌ని శాలువాతో సత్కరించి ఆయన సేవలను కొనియాడారు. విద్యార్థులను ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దరంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలక మన్నారు. తెలంగాణ ఉద్యమంలోనూ ఉపాధ్యాయులు పాత్ర పోషించారన్నారు. కాగా, బహదూర్ గూడ పాఠశాలలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని ఈ సందర్భంగా ఆ పాఠశాల ఉపాధ్యాయుల తెలుపగా.. స్పందించిన మధు యాష్కి వెంటనే నీటి వసతి ఏర్పాటు చేసేలా అధికారులతో మాట్లాడి చర్యలు చేపడతామని వివరించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బుడ్డ సత్యనారాయణ, పాశం అశోక్ గౌడ్, చంపాపేట డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి, నాయకులు దాము మహేందర్ యాదవ్, ఓరుగంటి నరేష్, అంతటి శ్రీనివాస్ గౌడ్, తోకటి కిరణ్, బద్రీనాథ్, కారుకొండ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌పీ నగర్‌లో కార్పొరేటర్, అధికారుల పర్యటన

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి డివిజన్‌లో బీఆర్ఎస్ నాయకులు అడుగ డుగునా అభివృద్ధిని అడ్డుకోవటం తగదని మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ కుమార్ ఆ పార్టీ నాయకులకు హితవు పలికారు. శుక్రవారం ఆయన, మల్కాజిగిరి సర్కిల్
అధికారులతో కలిసి సర్దార్ పటేల్ నగర్‌లో నాలాను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...గత 10 ఏళ్ళుగా బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పు డు స్వయంగా అప్పటి మంత్రి కేటీఆర్ ఎస్ పీ నగర్ కు వచ్చి ఇక్కడి ప్రజలకు నాలా విస్తరణ పనులు విషయమై హామీ ఇచ్చి వెళ్ళినా, అప్పుడు రూపాయి పని చేయలేని బీఆర్ఎస్ నాయకులు, ఇప్పుడు 60 లక్షల రూపాయల వ్యయంతో తన హయంలో నాలా నిర్మిస్తుంటే ప్రజలను రెచ్చకొడుతూ, ఒక వర్గాన్ని కొమ్ము కాస్తూ అభివృద్ధి పను లను అడ్డుకుంటున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక సమస్యల పరిష్కారా నికి తాను నిరంతరం పోరాటం చేస్తూ, వాటిని కౌన్సిల్ సమావేశంలో గళం విప్పి మేయర్, సంబంధిత అధికారులు దృష్టికి తీసుకుని వెళుతున్నానని తెలిపారు. ఎంతో కష్టపడి డివిజన్ కు నిధులు తీసుకుని వచ్చి అభివృద్ధి పనులు చేయిస్తుంటే బీఆర్ ఎస్ నాయకులు ఓర్వలేక పోతున్నారని ఆయన విమర్శించారు. బీఆర్ఎస్ నాయకులు ఇక్కడకు వచ్చి, ఏదో రకంగా ప్రజలను రెచ్చ గొట్టి ,వారితో కలిసి ఫోటోలు దిగి, వాటిని సోషల్ మీడియాలో పెట్టుకోవడానికి చూపిం చడంలో ఉన్న తాపత్రయం, మల్కాజిగిరి డివిజన్ అభివృద్ధి మీద, ఇక్కడ ప్రజల మీద లేకపోవడం బాధాకరమన్నారు. బీఆర్ఎస్ ప్ర భుత్వ హయంలో సింగిల్ రూపాయి కూడ నిధులు తేలేక, తాను చేసే అభివృధి పనుల ను అడ్డుకునే వారి ప్రయత్నాన్ని ఇక ఉపేక్షిం చేది లేదని, వారి కుయుక్తులను సమర్ధ వం తంగా తిప్పి కొడతానని కార్పొరేటర్ హెచ్చ రించారు. సర్దార్ పటేల్ నగర్ ముంపునకు గురి కాకుండా కోట్ల రూపాయలతో పనులు చేయిస్తుంటే, అడ్డుకునే బీఆర్ఎస్ నాయకు లు, వచ్చే వర్షాకాలంలో ఈ బస్తీ ముంపుకు గురైతే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నా రు. మల్కాజిగిరిలో నాలా కబ్జాల పాపాలు వారి హాయంలోనే జరిగాయని ఆరోపించా రు. ప్రజలు అందరికి ఉపయోగ పడేలా, నిపుణుల సలహాతో పనులు చేయాలన్నా రు. అవసరమనుకుంటే మల్కాజిగిరి డివిజన్ అభివృద్ధికి ఎన్ని నిధులు తేవడా నికైనా తాను సిద్ధమేనని ఆయన స్పష్టం చేశారు. తాను ఏ పని చేసినా ప్రజల సంతోషానికే అని, అదే తనకు ముఖ్యమన్నారు. నాలా కడితే బతుకమ్మ ఆడుతారా..? అని ఒక వర్గం వారు కావాలని హిందూ మహిళల ను కించ పరచడం సరికాదని కార్పొరేటర్
అన్నారు. నాలా కబ్జా పెట్టి, బార్లు నడిపించే నాయకులు, నాలా కబ్జా చేసి అపార్ట్మెంట్లు కట్టిన నాయకులు, మల్కాజిగిరి డివిజన్ అభివృద్ధిని అడ్డుకోవడం మరింత విడ్డురంగా ఉందన్నారు. అమ్మాయిల కేసులు, హత్య కేసులతో రక్తం తాగే వారు, తాను రక్తం చిందించి అభివృద్ధి పనులు చేస్తుంటే ఓర్వ లేక పోతున్నారని విమర్శించారు. ఇకనైనా
బీఆర్ఎస్ నాయకులు ఇటువంటి చిల్లర మల్లర రాజకీయాలు మానుకోవాలని కార్పొరేటర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఈ లక్ష్మణ్, డిఈ మహేష్, ఏఈ నవీన్, వర్క్ ఇన్స్పెక్టర్ రమేష్, సుబ్బారావు, సులోచన, సురేష్, శ్రీనివాస్, శ్రీకాంత్, శ్రీధర్ రెడ్డి, సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# దశదిన కర్మకు హాజరైన మాజీ జడ్పీటీసీ సిద్రాల శ్రీనివాస్


నివాళ్లు అర్పిస్తున్న నాయకులు

యాలాల్ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 28)ః
మండల కేంద్రంలో సీనియర్ నాయకులు చాకలి బాలరాజ్ తండ్రి చాకలి కిష్టయ్య దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన యాలాల్ మాజీ జడ్పీటీసీ సిద్రాల శ్రీనివాస్, ఆయనతో పాటు నాగారం పాండు గౌడ్ కమ్మరి శేఖర్, గొల్ల శ్రీనివాస్,ఉప్పరి యాదప్ప,పండల ప్రభాకర్,దుర్కి నర్సిములు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

# పుట్టిన రోజున మొక్కను నాటిన బీఆర్ఎస్ యువ నాయకులు చైతన్య



వికారాబాద్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 28)ఃమాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ హరిత సేనలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ లీగల్ సెల్ యువ నాయకులు మల్కపురం చైతన్య తన పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం వికారాబాద్ లోని వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో మొక్కలు నాటారు. తను మొక్కలు నాటడం చాలా ఆనందంగా ఉందని ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. కోట్లాది మొక్కలు నాటి ఈ ప్రకృతి కి సేవ చేస్తున్న మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్‌కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# యుపిఎస్‌పై యుద్ధభేరి వాల్ పోస్టర్ విడుదల



వికారాబాద్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 28)ః మార్చ్ 2న ఉద్యోగ ఉపాధ్యాయుల తో హైదరాబాదులో యుపిఎస్‌పై యుద్ధభేరి ధర్నా చౌక్ కేంద్రంగా నిరసన కార్యక్రమం వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా టిఎస్‌సిపిఎస్‌పియు జిల్లా అధ్యక్షులు పట్నం రాఘవేందర్, రాష్ట్ర సాహిత్య సభ్యులు మురహరినాథ్‌లు మాట్లాడుతూ... ఇటీవల కేంద్ర మంత్రివర్గం యుపిఎస్ విధానంకు ఆమోదం తెలిపిందని, ఏప్రిల్ ఒకటి 2025 నుండి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులకు అమలు చేయనున్న ఏకీకృత పెన్షన్ విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ మార్చ్ 2న ఉద్యోగ ఉపాధ్యాయులతో హైదరాబాదులో యుపిఎస్‌పై యుద్ధభేరి ధర్నా చౌక్ కేంద్రంగా నిరసన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో తండ్రి కొడుకు మృతి ...

- గ్రామంలో విషాదఛాయలు
- దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన పలువురు నేతలు
- వివరాలు వెల్లడించిన ఎస్సై విఠల్ రెడ్డి



తాండూరు రూరల్, మేజర్ న్యూస్( ఫిబ్రవరి 28) :తాండూర్ మండలం చెంగోల్ గ్రామంలో తీవ్ర విషాదఛాయలు నెలకొన్నాయి. శుక్రవారం తండ్రి అనారోగ్యానికి గురి కావడంతో తాండూర్ ఆసుపత్రికి తీసుకువెళ్లేందుకు కుమారుడు తన స్కూటీపై తాండూరు కు వెళ్లి తిరుగు ప్రయాణంలో గ్రామానికి వెళుతుండగా బైపాస్ రోడ్డులో వేగంగా అజాగ్రత్తతో నడుపుతు వస్తున్న లారీ నంబర్ టిఎస్ 34టీబి 0118 నెంబర్ గల లారీ ఢీకొట్టడంతో స్కూటీపై వెళుతున్న కుమారుడు నర్సింలు అక్కడికక్కడే మృతి మృతిచెందగా తండ్రి గోపయ్య తీవ్రగాయాలు కావడంతో తాండూర్ పట్టణంలోని వినాయక మల్టీస్పెషల్టి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కరణ్ కోట్ ఎస్సై విఠల్ రెడ్డి వెల్లడించారు. కుటుంబ సభ్యులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... చెంగోల్ గ్రామానికి చెందిన గౌండ్ల గోపయ్యకు ఆరోగ్యం బాగా లేకపోవడంతో ఆయన కుమారుడు గౌండ్ల నర్సింలు తో కలిసి తాండూరు పట్టణంలో ప్రైవేటు ఆసుపత్రిలో వైద్యం చేయించుకుని తిరుగు ప్రయాణంలో గ్రామానికి వెళుచుండగా బైపాస్ రోడ్డు లో దాటు తుండగా వేగంగా వచ్చిన లారీ నెంబర్ టిఎస్ 34టీబి 0118 డీ కొట్టడంతో స్కూటీ నడుపుతు న్న గౌండ్ల నర్సింలు అక్కడికక్కడే మృతిచెందగా తీవ్ర గాయలపాలైన గౌండ్ల గోపయ్య చికిత్స పొందుతూ మృతి చెందినట్లు చెప్పారు.

**మృతుల కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటాం : ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి**

ఒకే కుటుంబంలో తండ్రి కొడుకు లారీ ఢీకొని మృతి చెందిన సంఘటన తెలియడంతో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వారి కుటుంబానికి ప్రగాడ సానుభూతి తెలిపారు. ప్రభుత్వం నుండి అన్ని విధాలుగా ఆ కుటుంబానికి ఆదుకుంటామని తెలిపారు. తాండూరు మండల పరిధిలోని చెంగోలు గ్రామంలో తీవ్ర విషాద సంఘటన చోటు చేసుకోవడం బాధాకరమని పేర్కొన్నారు.

# అక్రమ గ్యాస్ రీఫిల్లింగ్ కేంద్రంపై కఠిన చర్యలు

- సిలిండర్ పేలుడు ఘటనపై యూనియన్ ఆగ్రహం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,ఎ ేజర్ న్యూస్ (ఫిబ్రవరి 28): తూముకుంట మున్సిపాలిటీ, షామీర్‌పేట మండలం,పోతాయి పల్లి గ్రామంలోని మారుతి భారత్ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ సంస్థలో అక్రమంగా గ్యాస్ మళ్లీ నింపుతూ (రిఫిల్లింగ్) చేస్తుండగా, సిలిండర్ పేలి కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ప్రమాదం ఫిబ్రవరి 24వ తేదీ సోమవారం రాత్రి చోటుచేసుకుంది. ఈ ఘటనపై పూర్తిస్థాయి విచారణ చేపట్టి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని మేడ్చల్ జిల్లా పౌరసరఫరాల అధికారి సుగుణ బాయ్ కు తెలంగాణ కుకింగ్ గ్యాస్ డెలివరీ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ నాయకులు వినతిపత్రం సమర్పించారు.

**అక్రమ రీఫిల్లింగ్ కేంద్రం – ప్రమాదకర అణుబాంబుగా మారిన గోదాము**

పోతాయిపల్లిలోని మారుతి భారత్ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ ఎల్.పి.జి. (లిక్విఫైడ్ పెట్రోలియం గ్యాస్) ఏజెన్సీ గోదాములో అక్రమ రీఫిల్లింగ్ జరుగుతుందని యూనియన్ ఆరోపించింది. ఇక్కడ గృహ అవసరాల కోసం ఉపయోగించే గ్యాస్‌ను వాణిజ్య సిలిండర్లలో నింపుతున్నట్టు వారు తెలిపారు. గతంలో స్థానికులు ఈ అక్రమ రీఫిల్లింగ్‌పై ఫిర్యాదులు చేసినప్పటికీ, అధికారులు తగిన చర్యలు తీసుకోలేదని యూనియన్ నేతలు మండిపడ్డారు.

**గాయపడిన కార్మికులను దాచిపెట్టిన డిస్ట్రిబ్యూటర్..?** ప్రమాదంలో గాయపడిన కార్మికులను పరామర్శించేందుకు వెళ్లిన యూనియన్ సభ్యులకు, డిస్ట్రిబ్యూటర్ యాజమాన్యం కార్మికులను చూపించకుండా దాచిపెట్టిందని ఆరోపణలు




వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం.

వచ్చాయి. గాయపడిన వారు ఒడిశా రాష్ట్రానికి చెందిన వలస కార్మికులని, ప్రమాదం బయటకు రాకుండా డిస్ట్రిబ్యూటర్ యాజమాన్యం ప్రయత్నిస్తోందని యూనియన్ నేతలు ఆరోపించారు.

**తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్**

ఈ ప్రమాదంపై సంపూర్ణ విచారణ చేపట్టి, డిస్ట్రిబ్యూటర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని యూనియన్ డిమాండ్ చేసింది. అక్రమ రీఫిల్లింగ్ కేంద్రాన్ని తక్షణమే మూసివేసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరింది. వినతి పత్రం అందజేసిన వారిలో యూనియన్ అధ్యక్షులు నకిరేకంటి శ్రీనివాస్ గౌడ్, సలహాదారులు చామకూర రాజు, కె.వి. గౌడ్, యూనియన్ ఉపాధ్యక్షులు ఎం.డి. యునుస్, హర్షిత్, కుమార్, వేణు, రమేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అడవుల మైసమ్మ జాతర ఉత్సవాలు



బోనాలు తీసుకెళ్తున్న మహిళలు

కొడంగల్, ఫిబ్రవరి 28 (మేజర్ న్యూస్): కొడంగల్ మండలంలోని మైసమ్మతం డా సమీపంలో వెలిసిన అడవుల మైసమ్మ జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహిం చారు. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం అమ్మవారికి చిట్లపల్లి, ఖాజఅహ్మద్‌పల్లి, పోచమ్మ, మైసమ్మ తండాలకు చెందిన మహిళలు బోనాలతో ఊరేగింపుగా ఆలయానికి చేరుకొని ప్రత్యేక నైవేధ్యాలతో అమ్మవారికి మొక్కులు చెల్లించుకు న్నారు. అదే విధంగా కోడి పుంజులు, మేకలతో అమ్మవారికి భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉంటూ పాడి పంటలు బాగా పండాలని కోరుకున్నారు. ఆలయ కమిటీ నిర్వాహకులు భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు, ఆయా గ్రామాలు, తండాల ప్రజలు పాల్గొన్నారు.



అడవుల మైసమ్మకు పూజలు నిర్వహించిన భక్తులు

# నాగారం జడ్పీహెచ్ఎస్‌లో సైన్స్ ఫేర్ ఘనంగా నిర్వహణ



కీసర, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి, 28):నాగారం మున్సిపాలిటీ పరిధిలోని జడ్పీ హెచ్ఎస్ హైస్కూల్లో సైన్స్ ఫేర్ ప్రోగ్రాం శుక్రవారం ఘనంగా నిర్వహించా రు. ఈ కార్యక్రమానికి మాజీ చైర్మన్ చంద్రారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి మాట్లాడుతూ, “విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అభివృద్ధి చేసుకోవాలంటే ఇలాంటి ప్రదర్శన లు ఎంతో ఉపయోగకరం. ప్రయోగాత్మక విద్య అభ్యాసం ద్వారా, సైన్స్ ఫేర్ లాంటి కార్యక్రమాలు వారి ఆలోచనా శక్తిని పెంపొందించడమే కాకుండా, భవిష్యత్తులో కొత్త ఆవిష్కరణలకు దారి తీస్తాయి. ఇటువంటి వేడుకలు విద్యా ర్థులను మరింత ప్రోత్సహించాలి” అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, మాజీ కౌన్సిల ర్ బిజ్జ శ్రీనివాస్ గౌడ్, హెచ్ఎం రాములు, ఉపాధ్యాయులు పాల్గొని, విద్యార్థుల ప్రతిభను ప్రశంసించారు.



# విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయాలి

- మండల విద్యాశాఖ అధికారి హబీబ్ అహ్మద్
- శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఘనంగా సైన్స్ ఫెయిర్



కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 28):విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు సైన్స్ ఫెయిర్ నిర్వహించడం అభినందనీయమని మండల విద్యాశాఖ అధికారి అహ్మద్ అన్నారు. శుక్రవారం కుల్కచర్ల మండల కేంద్రంలోని శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో సైన్స్ ఫెయిర్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈఓ హబీబ్ అహ్మద్ హాజరై మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతంలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ విద్యార్థుల విద్యాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ఏకైక పాఠశాల శ్రీకృష్ణవేణి పాఠశాల అని కొనియాడారు. అనంతరం విద్యార్థులు ఏర్పాటు చేసిన నమూనాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులు చేసిన నమూనాలను పరిశీలించడానికి వివిధ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సౌమ్య వెంకట్రామిరెడ్డి, పాఠశాల కరస్పాండెంట్ విజయ్ రెడ్డి, ప్రిన్సిపల్ అర్చన, సుప్రియ, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగింది.



విద్యార్థులు చేసిన నమూనాలను పరిశీలిస్తున్న ఎంఈఓ.

# విద్యార్థులు శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానం వైపు దృష్టిని సారించాలి : కమిషనర్ బట్టు నాగిరెడ్డి

- ఎప్పటికప్పుడూ విద్యార్థులు సైన్స్ పట్ల అవగాహన పెంచుకుంటూ మూఢ నమ్మకాలకు దూరంగా ఉండాలి
- పాపారాయ విద్యానికేతన్ పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



మేడ్చల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 28) : మేడ్చల్ పట్టణంలోని పాపారాయ విద్యానికేతన్ పాఠశాలలో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించు కొని వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడ్చల్ పురపాలక సంఘం కమిషనర్ బట్టు నాగిరెడ్డి విచ్చేసి సైన్స్ దినోత్సవాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ బట్టు నాగిరెడ్డి మాట్లాడుతూ విద్యా ర్థులు శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానం వైపు దృష్టిని సారించాలని విద్యార్థులకు సూచి ంచారు. సమాజంలో వస్తున్న ఆధునిక, సాంకేతిక మార్పులకు అనుగుణం గా ఎప్పటికప్పుడూ విద్యార్థులు సైన్స్ పట్ల అవగాహన పెంచుకో వాలని, మూఢ నమ్మకాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. 1928లో భారత భౌతిక శాస్త్రవేత్త సర్ సీవీ రామన్ ఎఫెక్ట్

**విద్యార్థి తయారు చేసిన ప్రాజెక్టు వివరాలు తెలుసుకుంటున్న కమిషనర్ నాగిరెడ్డి**

ఆవిష్కరణకు గుర్తుగా ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకుంటామని తెలిపారు. అనంతరం విద్యార్థులు ఏర్పాటు చేసిన ప్రాజెక్టులను ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు రామేశ్వర్ రెడ్డి, నరసింహులు గౌడ్, రాజేందర్ రెడ్డి, లక్ష్మమ్మస్మారక పాఠశాల ప్రిన్సిపాల్ డి.మహేష్, పాఠశాల ఇంచార్జ్ అనితప్రియ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.